
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 21, జూన్ 2025 16 పేజీలు

## ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

3 కోట్లు 25 లక్షలు వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు శ్రీకారం

16వ పేజీలో...



2 లో..

# కలెక్టర్ ఆర్డర్‌పై ట్రిబ్యునల్లో ఫిర్యాదు

స్టే ఉండగా ఇసుక తవ్వకాలెలా

ఎన్‌జిటికి "తెల్లం" రిపోర్ట్

ఇరిగేషన్ వారే తప్పుదారి పట్టించారా

పర్యావరణ విధ్వంసం జరిగిందని ధృవీకరణ

ఇప్పట్లో ఇసి క్లియరెన్స్ అనుమానమే

త్రిశంకు స్వర్గంలో సీతమ్మసాగర్ పురోగతి

చర్ల/ప్రభాతవార్త

సీతమ్మ సాగర్ ముంపులో ఇసుక తవ్వకాల కోసం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జారీ చేసిన మెమో ఇప్పుడు మరో వివాదానికి వేదిక కాబోతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజానికి ఈ ప్రదేశంలో ఎలాటి పనులూ చేపట్టరాదని ఇదివరలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ "స్టే" విధించిన సంగతులను ప్రభాతవార్త అనేకమార్లు వెల్లడించింది. ఆ గతాన్ని ఓమారు క్లుప్తంగా సింహావలోకనం చేసుకుందాం. అదేంటంటే రూ.3847.09 కోట్ల అంచనాలతో

# కుంగిన ఐటిడిఎ వంతెన

నాసిరకం నిర్మాణంతో నయవంచన

రహస్యంగా మరమ్మతులు

ముల్కలపల్లి/ప్రభాతవార్త

ముల్కలపల్లి మండలంలో ఐటిడిఎ నిర్వాకం బయట పడింది. ఒకటికాదు రెండు కాదు ఏకంగా రూ.5.25 కోట్లతో మూడేళ్ల క్రితం నిర్మించిన హైలెవెల్ బ్రిడ్జి మేడిగడ్డని గుర్తుచేస్తూ పై శ్లాబు



16 లో..






## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

6వ పేజీలో...





అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ
వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక
శుభాకాంక్షలు

ఉషా కిరణాల మండల సమాఖ్య, పెనుబల్లి

మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పెనుబల్లి

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది పెనుబల్లి

నీటిపారుదల శాఖ సిబ్బంది, పెనుబల్లి

రహదారులు, భవనాల శాఖ సిబ్బంది, పెనుబల్లి

మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, పెనుబల్లి

# కలెక్టర్ ఆర్డర్‌పై ట్రిబ్యునల్లో ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి..)

2021లో నాటి బిఆర్ఎస్ సర్కార్ "సీతమ్మసాగర్" బహుళార్థక సాధక ప్రాజెక్ట్ నిర్మింపతలపెట్టింది. గోదావరి నదినుంచి 67 టిఎంసిలకు పైగా డ్రా చేసి "దుమ్ముగూడెం" ఆనికట్ కింద సాగునీటి అవసరాలతో పాటు 320 మెగావాట్ల జలవిద్యుదుత్పత్తి దీని లక్ష్యం. ఐతే కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ నుంచి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్(ఇసి) అనివార్యం.అదేమీ లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం డ్యామ్ నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో తెల్లం నరేష్ అనే ఓ గిరిజన పౌరుడు ఓఎ నెంబర్:27/2023 ద్వారా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేయగా, ఆ చెన్నయ్‌బెంచ్ దీనిపై "స్టే" విధిస్తూ.,08.07.2024 తేదీన "మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్అండ్‌క్లయిమేట్ ఛేంజ్ " వారికి ఓ ఆదేశమిచ్చింది. ఈసి అనుమతి లేకుండా తెలంగాణా సర్కార్ భారీ బహుళార్థకసాధక ప్రాజెక్ట్ పనులు మొదలెట్టినందువల్ల " ఏమేరకు పర్యావరణానికి విఘాతం కలిగిందో అంచనా వేయమని" అందులో ఆదేశించింది.

### పర్యావరణం దెబ్బతిన్నదని తేల్చిన నిపుణులు

ఎన్‌జిటి ఆదేశాలమేరకు ఇద్దరు సభ్యుల నిపుణుల బృందం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి.,ఈసి అనుమతులు లేకుండానే అడ్డగోలుగా తెలంగాణా ప్రభుత్వం 30.06.2021 నుంచి 23.03.2023 తేదీల మధ్యన ఏకంగా 632 రోజుల పాటు విచక్షణా రహితంగా నియమాల ఉల్లంఘన జరిగిందని, ఇది ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ (ఈఐఎ) నోటిఫికేషన్ :2006 కి విరుద్ధమని నిపుణుల కమిటీ నేరుగా ఎన్‌జిటి కే తమ అఫిడవిట్ రూపంలో నివేదించింది. 1)."మక్ మేనేజ్‌మెంట్" సక్రమంగా లేకపోవడం వల్ల వాతావరణ కాలుష్యం పెచ్చుమీరి సరిచేయలేని నష్టం (ఇర్రిపేరబుల్ లాస్) సంభవించిందని, అలానే క్వారీల నిర్వహణ, డోజింగ్, నిరంతర మెటీరియల్ రవాణా వంటి చర్యలు మానవ జీవనానికి ఆటంకంగా మారాయని చెప్పారు. అలానే ఇంధన వినియోగంలో నిబంధనలు పాటించకుండా సహజ అటవీ ఉత్పత్తుల వినాశనానికి పాల్పడ్డారన్నారు. ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ అంశమనేది ఈ డ్యామ్ అడ్డగోలు పనుల కారణంగా విడిచిపెట్టబడిందని కమిటీ తన నివేదికలో నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టేసింది. సమాజానికి పర్యావరణ కోణంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి గానూ..గాలి ధ్వని కాలుష్య నివారణకోసం 11000 స్థానిక జాతుల మొక్కలు నాటాలని, 44 గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం అత్యవసరంగా జరగాలని, రెండు కిలోవాట్ల శక్తిగత సోలార్ వీధిదీపాలు (ఒక్కో యూనిట్ ఖరీదు రూ.40వేలు) అమర్చి వీటి నిర్వహణని మూడేళ్ళపాటు భరించాలని కమిటీ నిర్దేశించింది. ఇన్వర్టర్లు,

వైరింగ్,స్ట్రక్చర్స్,కనెక్టర్లు,జంక్షన్‌బాక్స్ లు,వంటి వి మైంటెనెన్స్‌లో భాగమని స్పెసిపై చేసి పొందుపరిచారు. అంతేకాదు ఈ 44 గ్రామాల ప్రజల ఉపాధి ఆరోగ్య అవసరాలు కూడా తీర్చాలని, ఆధ్యాత్మిక కేంద్రాల నిర్మాణం, టూరిజం అభివృద్ధి, హోటల్‌మేనేజ్‌మెంట్ రంగంలో స్థానిక యువతకు 700మందికి శిక్షణ.,ఇందులో 50శాతం యువతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా అధ్యయన బృందం ఇచ్చిన సూచనల నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం విషయాన్ని ఎన్‌జిటి ముందర ఉంచింది. దీంతో ట్రిబ్యునల్ వారు పెనాలిటీ విధించారు. పైన చెప్పిన పనులన్నీ జరగాలంటే గరిష్ఠంగా రూ.53.41 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. ఇంత కధ జరిగి ఇంత పెద్దమొత్తంలో పర్యావరణ ధ్వంసం జరిగిందని అందరూ ఒప్పుకున్నాక కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారి ఇసుక తవ్వకాల ప్రొసీడింగ్స్ గురించి ఏం మాట్లాడాలి ? వారికి తెలియదని ఎలా అనుకోగలం.

### ఎన్‌జిటిలో "తెల్లం" ఫిర్యాదు

ఈ పరిస్థితులిలా కొనసాగుతున్న క్రమంలో 77,36,674.5 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలకోసం కలెక్టర్ ప్రొసీడింగ్ నెంబర్:4224/శాండ్/2012.1 తేది: 16.04.2025 ద్వారా ఆదేశాలిచ్చారు. పైగా ఆయన అందులో స్పష్టంగా ఏమంటారంటే "సీతమ్మసాగర్" ముంపు ప్రాంతమని వివరంగా చెప్పారు. అసలు ఇక్కడ ఏ చిన్నా పనీ చేయకూడదని నానా రభసా ఓవక్క జరుగుతుంటే ఈయనేమో ఇన్ని లక్షల టన్నుల ఇసుకని తోడేసుకోమంటారు. ఇదే విషయాన్ని ఇంతకుముందు ఓఎ నెంబర్:27/2023 ద్వారా ఎన్‌జిటిలో ఫిర్యాదుచేసి "స్టే" సాధించిన తెల్లం నరేష్ మళ్ళీ తాజా ఇసుక తవ్వకాల వ్యవహారాన్ని బెంచ్‌కి నివేదించారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే ప్రభాతవార్తకు ఫోన్‌ద్వారా తెలిపారు. ఒవక్క రూ.53.41 కోట్ల పెనాలిటీ విధించబడిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వ సుప్రీంకి అప్పీల్ చేయడానికి సిద్ధపడుతున్న పరిస్థితుల్లో "ఇసి" క్లియరెన్స్ కనుచూపుమేరల్లో లేదని, అయినా ఈ ప్రొసీడింగ్స్ ఏమిటో.,దీనికి ఇరిగేషన్ వారు ఏవిధంగా పచ్చజెండా ఊపారో అన్నింటినీ తాను నివేదిస్తానని నరేష్ వెల్లడించారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం**

**పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వంగూరివెంకటేష్**

ఖమ్మం విద్యా విభాగం జూన్ 20, ప్రభాతవార్త:
జిల్లాలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల (పిడిఎస్ యు) అధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ డి ఇ ఓ సామినేని సత్యనారాయణ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా పిడిఎస్ యు రాష్ట్ర జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా నిరక్ష్యం వహిస్తున్నాయన్నారు. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి కి అనుగుణంగా విద్యార్థులకు మోలిక వసతులు కల్పించడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయింది అన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా బుక్స్ యూనిఫార్మ్ అందించాలన్నారు. మరోవైపు జిల్లా లో ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ టెక్నో, ఐఐటి,ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎలాంటి రక్షణ లేనటువంటి భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.పాఠశాలల్లో ఆట స్థలాలు లేకపోవడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం దెబ్బతింటుందని అన్నారు.వీటిపై ఎన్ని సార్లు విద్యాశాఖా అధికారులు గారికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు నవీన్, నరేందర్, సంతోష్, బన్నీ నాగ తేజ, స్టాలిన్, సందీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

**జీవనశైలి భవిష్యత్తుకు పురోగతి**

**వారం రోజులు పాటుఅవగాహన సదస్సులు**

**విద్యాలయాల్లో డ్రగ్స్ రహిత వాతా వరణం పై దృష్టి**

**రాష్ట్ర టీ,జీ,ఏ ,ఎన్.బి డైరెక్టర్, సందీప్ శాండిల్య**






క్రైమ్ ఖమ్మం జూన్ 20 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్య రహిత సమాజ లక్ష్యంగా పనిచేయాలని, రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.జి. ఎ. ఎన్, బి) డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశించారు, శుక్రవారం హైదరాబాదు నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా పోలీస్ అధికారులతో సమావేశంలో పలు సూచనలు చేశారు, ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులపాటు పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు, అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం, సందర్భంగా పురస్కరించుకొని, పకడ్బందీ వ్యూహంతో కార్యక్రమాల రూపొందించుకోవాలని వివరించారు, నశాముక్త భారత్ అభియాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లాల స్థాయిలో అవగాహన సమావేశాలపై దృష్టి పెట్టాలన్నారు, మాదక ద్రవ్యరహిత జీవనం కోసం యువతను విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలన్నారు, ఈ సందర్భంగా యోగ, ధ్యాన, ర్యాలీలు, సాంస్కృతిక, సెమినార్లు ,వర్క్ షాప్ లు, ప్రతిజ్ఞ ,కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు, ప్రధానంగా చిత్రలేఖన పోటీ వ్యాసరచన పోటీలు సైకిళ్లు ద్విచక్ర వాహనాల ప్రదర్శనలు నిర్వహించాలన్నారు, ప్రస్తుత పరిస్థితుల్లో, మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై, ప్రతి ఒక్కరికి సమగ్ర అవగాహన అవసరం అన్నారు, విద్యాలయాల్లో డ్రగ్స్ రైతు వాతావరణం నెలకొల్పడానికి సహకార ఎల్లవేళలా పోలీసులు అందజేయాలన్నారు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వ్యక్తిగతంగా కాకుండా కుటుంబం సమాజం ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుంది అన్నారు, తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు పాటించాలన్నారు, సరేనా జీవన శైలిని అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు, విద్యా పురోగతి వైపు చేతనవంతం కావాలని సూచించారు, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో చేపడుతున్న అక్రమ రవాణా మాదకద్రవ్యాలు దుర్వినియోగం తీసుకుంటున్న చర్యలపై కమిషనర్ సునీల్ దత్ వివరించారు, ఈ సమావేశాలు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, కె ఆర్ కె ప్రసాదరావు, ఇన్స్పెక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు,

# ఖమ్మంలో యోగా ర్యాలీ

ఖమ్మం కల్చరల్ జూన్ 20 ప్రభాతవార్త:



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్ని యోగా సెంటర్స్ ఆయుష్ డిపార్ట్మెంట్ మరియు యువజన క్రీడల శాఖ సంయుక్తంగా నిర్వ హించిన యోగా ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పద్మావతి గారు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం వద్ద జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి గారు ముగింపు ఉపన్యాసం మాట్లాడుతూ నేడు మన దేశంలో పురాతన యోగవిద్యను 194 దేశాల ఆమోదంతో యు ఎన్ ఓ ప్రకటించిన 21న జరగబోవు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అని సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా అధికారులు పాల్గొంటున్నారని ఉదయం 6:30 నిమిషాలకు ప్రజలందరూ యోగా చేసి ఆరోగ్యంగా ఖమ్మం ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం యోగ ధ్యాన సమైక్య కన్వీనర్ వంజాకు లక్ష్మీ నారాయణ రావు అడ్వకేట్ , కో కన్వీనర్ కాసిన ఆనంద ప్రసాద్, ఆయుష్ డిపార్ట్మెంట్ వైద్యాధికారి డాక్టర్ కనక లక్ష్మి, యోగ సెంటర్స్ నిర్వహకులు బాలరాజా,శర్మ, శ్రీనివాసరెడ్డి, కోదండరావు, వరలక్ష్మి, ఆలస్యం సీతయ్య, సంధ్య, సమత, శైలజ, శ్రీనివాస రావు, రాజేంద్రప్రసాద్, వెంకట్, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణం, అటవీ అభివృద్ధి మండలి రాష్ట్ర వైస్ చైర్మన్‌గా జాలె శ్రీనివాస్

**కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:**



పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల అభివృద్ధి మండలి తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన జాలె శ్రీనివాస్ శుక్రవారం నియమితులయ్యారు. పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల అభివృద్ధి మండలి కేంద్ర నాయకత్వం జామతారాం చౌదరీని తెలంగాణ మండలి రాష్ట్ర చైర్మన్‌గా, జాలె శ్రీనివాస్ ను వైస్ చైర్మన్‌గా నియమించ డం జరిగింది. ఈ నియామకం మండలి, కేంద్రంలో పనిచేసే నేచురల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏజెన్సీగా పనిచేస్తుంది. ఇది భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ సంబంధిత విధానాలు కార్యక్రమాల ప్రణాళికలను విస్తరించడం, ప్రమాణాలను పర్యవేక్షించడం వంటి బాధ్యత లు నిర్వహిస్తుంది. జాతీయ మండలి అధ్యక్షుడు రాహుల్ ద్వివేదీ ఢిల్లీలోని కార్యాలయం లో జామతారాం చౌదరీ, శ్రీని వాస్ జేలెకు నియామక పత్రాల ను అందజేశారు. ఈ ఇద్దరూ సామాజిక, పర్యావరణ రం గాల్లో ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని వారికి ఈ కీలకమైన పదవులను అప్పగించారు. జామతారాం నియామకంపై జాతీయ అధ్యక్షుడు రాహుల్ ద్వివేదీ, సీనియర్ అధ్యక్షుడు శైలేంద్ర గర్గ్, జాతీయ డైరెక్టర్ సునీల్ ముద్గల్, జాతీయనిర్దేశకుడు ధీరేంద్ర సింగ్ హర్షం వ్యక్తం చేశారు. మద్దులపల్లి గ్రామానికి చెందినటువంటి జాలె శ్రీనివాస్ యాదవ్ కు పదవి రావడం పట్ల గ్రామస్తులు, అభిమానులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. బీజేపీ మండల కమిటీ, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు జాలె శ్రీను యాదవ్, భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, మా జీ సర్పంచ్, మండల అధ్యక్షుడు రామారావు హర్షం వ్యక్తం చేశారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి...**

**- పిడిఎస్యు జిల్లా నాయకులు అశోక్, కార్తీక్**



**కారేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:**

కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో కారేపల్లి మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా నాయకులు అశోక్ కార్తీక్ లు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, దానికి నిదర్శనమే పాఠశాలలో అధిక ఫీజుల దోపిడి, అనుమతులు లేని పాఠశాలలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ టెక్నో, ఐఐటి, ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ట్ బుక్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎలాంటి రక్షణ లేనటువంటి భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పాఠశాలల్లో ఆట స్థలాలు లేకపోవడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం దెబ్బతింటుందని అన్నారు. వీటిపైఅధికారులు స్పందించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి. రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధం

**- బహిరంగ సభకు భారీగా తరలిరండి**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

**కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలోని జెకె సింగరేణి గ్రౌండ్ లో శనివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధం కొరకు నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారె డ్డి శుక్రవారం తెలిపారు. సభకు మండల కాంగ్రెస్ నాయకులు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఇందిర మ్మ కమిటీ సభ్యులు, ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులు, మహిళా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఊట్కూరు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్**

**కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షలను మంజూరు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ శుక్రవారం తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు ఉత్తర్వు లు జారీ చేసినట్లు తెలిపా రు. గ్రామ పంచాయతీ భవనం మంజూరుకు, నిధులు విడుద లకు కృషి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభు త్వానికి ఏపూరి మహేంద్ర కుమార్, ఊట్కూరు గ్రామస్తు లు కృతజ్ఞతలు తెలిపారు. అనతి కాలంలోనే భవన నిర్మా ణ పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మండల పరిధిలో ని జగన్నాథ్ తండాలో అంగ న్వాడి భవన నిర్మాణానికి కూడా ప్రభుత్వం రూ.12 లక్షలను ఎన్ఆర్ఈ జీఎస్ కింద మంజూరు చేసినట్లు ఏపూరి మహేంద్ర కుమార్ వెల్లడించారు.

## విద్యుత్ సమస్యలు పద్ధతిప్రకారం అధిగమిస్తున్నాం

**- జీళ్లచెరువు గ్రామంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**- పనులను పరిశీలించిన డీఈ, ఏడీఈ**

**కూసుమంచి, జూన్ 20, (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని పలు బజార్లలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో విద్యుత్ పోల్స్ కావాలని, చాలా బజార్లకు పోల్స్ లేవని, తద్వారా కరెంట్ సమస్య నెలకొందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల గ్రామ పర్యటనలో కోరారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జీళ్ళచెరువు గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈమేరకు జీళ్ళచెరువు గ్రామ పంచాయతీకి మొత్తం 84 పోల్స్ కేటాయించిన విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం గ్రామంలోని అన్ని బజార్లలో పోల్స్ ను ఏర్పాటు చేశారు. డీఈ నాగేశ్వరరావు, ఏడీఈ కోక్యానాయక్, ఏఈ అశోక్ విద్యుత్ పోల్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా నూతన పోల్స్ ఏర్పాటు చేస్తున్నామని, లూజ్ పోల్స్ ను తొలగించి ఆ ప్రాంతంలో నూతన పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కమలాకర్, గ్రామ నాయకులు పెంద్ర అంజయ్య, తమ్మరబోయిన లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :**



మణుగూరు మండలంలో శుక్రవారం ట్రాక్టర్ బోల్తాపడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో బీటీపీఎస్ యాష్‌పాండ్ కట్టపై ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ ఎం.రామారావు(38) మృతిచెందారు. ట్రాక్టర్ మట్టిలోడుతో వెళుతుండగా మూలమలుపులో అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## 63 లక్షలకు ఐపీ దాఖలు

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణం, సంభాని నగర్ కు చెందిన షేక్. అన్వర్ జానీ రూ. 63 లక్షల కు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. పిర్యాది దారుడు రియల్ ఏస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, అధిక మొత్తంలో అప్పులు చేసినాడు. ఈ వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి వత్తిడి తీవ్రం కావడంతో 10 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

## పోడు రగడ...

**- అటవీ భూమిలో కందకం కొడుతున్న అధికారులు...**

**- అడ్డుకున్న వలస గిరిజనులు...**

**- ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగిన వైనం..**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిసిన గిరిజనులు..**

**సారపాక, జూన్ 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయితీ పరిధిలోని అటవీ ప్రాంతంలో నివాసముంటున్న వలస గిరిజనుల గుంపు వలస గిరిజనులు శుక్రవారం తమ ప్రాంతంలో అటవీ అధికారులు జెసిబి సాయంతో అటవీ భూమి సరిహద్దుల కోసం కందకం నిర్వహిస్తుండగా గిరిజనులు అడ్డుకోవడంతో ఒక్కసారిగా పోడు రగడ మొదలైంది. ఆదివాసి గిరిజనుల మహిళలు జెసిబి ని అడ్డుకొని పనులు జరగకుండా ఆపడంతో అడ్డుకున్న గిరిజనులను చేతులు పట్టుకొని లాగడంతో ఒకరిపై ఒకరు ఘర్షనులకు దిగారు. ఈ క్రమంలో సెక్షన్ ఆఫీసర్ నాగరాజు బీట్ ఆఫీసర్ రాంబాబు వారి సిబ్బందిపై గిరిజనులు దాడి చేసినట్లు ఫారెస్ట్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియచేయడం జరిగింది. అదేవిధంగా అమాయకమైన తమపై ఫారెస్ట్ అధికారులే దౌర్జన్యంగా మహిళలని చూడకుండా చేతులు విరుచుకుంటూ గాయపరిచారని వాపోయారు. మండలంలో సారపాక పర్యటనలో ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లను వలస గిరిజనులు కలిసి తమ గోడును తెలియజేసినట్లు సమాచారం. అసలు ఆ అటవీ ప్రాంతంలో ఏమి జరుగుతుంది ఎవరిని ఎవరు కొట్టారు ఎందుకు ఇంత రగడ జరుగుతుంది అన్న విషయాలు తెలియాల్సి ఉంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ముగ్గు వేసిన అధికారులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ముగ్గు వేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా ఎస్సీ కాలనీలో కొప్పుల నరసింహ లబ్ధిదారుడు ముగ్గు వేశారు. అదేవిధంగా వర్క్ షాప్‌లో అండుగుల ఆశ అనే లబ్ధిదారురాలికి ముగ్గు వేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, దుమ్ముగూడెం పంచాయితీ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా భద్రాచలంలో ఒలంపిక్ డే రన్

**-పాల్గొన్న ఎమ్మెల్యే , ఐటిడిఏ పీవో , ఏఎస్పీ**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా 18 తారీకు పాల్వంచలో మొదలైన ఒలంపిక్ రన్ గురువారం దమ్మపేట చేరుకుని శుక్రవారం ఉదయం 6:30 కి భద్రాచలంలో సాగింది. ఒలంపిక్ జ్యోతిని క్రీడాకారులు ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకు అందజేశారు. ఈ సందర్భంగా తెల్ల వెంకటరావు మాట్లాడుతూ .. భద్రాచలంలో త్వరలో ఒక 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదు ఎకరాలు సేకరించాలని, త్వరలో ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పిఓ బి.రాహుల్ మాట్లాడుతూ ... భద్రాచలం పరిసర ప్రాంతంలో గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రానిస్తున్నారని వారికి మా సహకారం ఇవ్వటం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తారని తెలిపారు. అదేవిధంగా భద్రాచలం ఏఎస్పి విక్రాంత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ.. యువత గంజాయి లాంటి చెడు వ్యసనానికి పోకుండా క్రీడల వైపు మల్లాలి అని, భద్రాచలంని గంజాయి రహిత పట్టణంగా మార్చాలని యువతకు పిలుపునిచ్చారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులకు మంచి క్రీడా సదుపాయాలు కలగజేస్తే అంతర్జాతీయ క్రీడాకారులని అందజేస్తామన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి ఈ ఒలంపిక్ డే రన్ సుమారు 200 మంది స్థానిక క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భద్రాచలం సీఐ ఎం.నాగరాజు, ఎస్సైలు స్వప్న, సంతోష్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కే.మహీధర్, చీఫ్ పాటర్న్ నాగ సీతారాములు, వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ పి .నాగేంద్రబాబు భద్రాచలం కన్వీనర్ గిరి ప్రసాద్, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాట్ల రాజు,జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ కుంచాల రమేష్,ఉదయ్ కుమార్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జీ.వి.రామి రెడ్డి ( సిటీ స్టైల్ జిమ్ కోచ్) పీడీలు శ్వేత దుర్గారావు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.









## నక్కా వెంకన్నకు దక్కిన అరుదైన గౌరవం

**-లయన్స్ క్లబ్ భద్రాద్రి జటాయి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ ప్రముఖుడు నక్కా వెంకన్నయాదవ్‌కు అరుదైన గౌరవం లభించింది. లయన్స్ క్లబ్ భద్రాద్రి జటాయి అధ్యక్షుడిగా వెంకన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం భద్రాచలం సమీపంలో గల అక్షయ ఫంక్షన్‌లో లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ భద్రాద్రి జటాయి అధ్యక్ష పదవి బాధ్యతతో కలిగి ఉన్నదని, దానికి నక్కా వెంకన్న వన్నె తెస్తారని ఆకాంక్షించారు. సేవ దృక్పథం ఉన్న నక్కా వెంకన్నకు ఈ పదవి వరించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదోడి సొంత ఇంటి కల నెరవేరిన వేళ

**-ప్రజా పాలనలో పేదలకు పెద్దపీట**

**-ఇల్లు రాని వారు బాధపడొద్దు**

**-వచ్చే మూడేళ్లలో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి రానున్నాయి**

**-ఎమ్మెల్యే పాయం**

బూర్గంపహాడ్, జూన్21,ప్రభాత వార్త:



పేదోడి సొంతింటి కల నెరవేరిన వేళ ఇందిరమ్మ పట్టా చేతికందగానే పేద మహిళల మోము చిరునవ్వుతో పరిమళించిన వేల ,బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్లగొమ్మరు సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల లోని సుమారు 408 ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులు కు పట్టాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత పది సంవత్సరాలలో పేదోడి దరిచేరని ఇల్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధ్యం చేసామని అన్నారు. ప్రజా పాలనలో పేదవారికి పెద్దపీట వేయడం లక్ష్యమని ఈ లక్ష్యంలో భాగంగానే ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఇల్లు రాని వారు బాధపడొద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే మూడేళ్లలో ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా పాలన తో సాధ్యమవుతుందని ఇప్పటికే తాము అందించిన సంక్షేమ పథకాలే సజీవ సాక్ష్యాలని అన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇల్లు కట్టించి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శిరీష , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,వివిధ శాఖల మండల అధికారులు ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించు కుని లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, జీయర్ మఠం, వికాస తరంగిణి, శివానంద ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షురాలు కమల రాజశేఖర్,కార్యదర్శి సిద్ధారెడ్డి,కోశాధికారి రామారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, పరిమి సోమశేఖర్, హరిచంద్ర నాయక్,గట్టు వెంకటాచారి, సీతామహాలక్ష్మి,నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# తూరుబాక గ్రామం వద్ద కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

**-కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లోని తూరుబాక గ్రామం వద్ద ఉన్న కల్వర్టు కుంగి పోవడంతో గత నాలుగు నెలలుగా భద్రాచలం టూ చర్ల వైపు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతుండగా, ఇట్టి విషయం పై స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి తూరుబాక వద్ద కుంగిపోయిన కల్వర్టు వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రి వివరించారు. వెంటనే రూ.2 కోట్ల 70 లక్షలు నిధులను వెంటనే కేటాయించడం జరిగింది. ఈ తరుణంలో కల్వర్టు నిర్మాణ పనులకు శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... నిత్యం భద్రాచలం టూ చర్ల వైపు నిరంతరం ప్రయాణాలు చేస్తారని, కల్వర్టు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలు వస్తే వరదలు వచ్చే అవకాశం ఉన్నందువలన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ అధికారులు,భద్రాచలం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), దుమ్ముగూడెం మాజీ జెడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి ( సత్యాలు), కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం బాలాజీ, లంక ప్రసాద్, దర్శి సాంబశివరావు,పోడియం సుబ్బారావు,కోడి చంటి, కొమ్ము రంజిత్, మోత్కూరి శ్రీకాంత్, బొల్లిశేఖర్, కొండపల్లి నరేంద్ర, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కొరకు ధరఖాస్తుల స్వీకరణ

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 11 మండలాలలో 30 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు బూర్గంపాడు,చర్ల, పాల్వంచ, అశ్వరావుపేట, దమ్మపేట, పినపాక, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, ఇల్లందు, టేకులపల్లి, దుమ్ముగూడెం మండలాలలో గ్రామపంచాయతీ, ఎంపీపీ పాఠశాలలో 30 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 3807 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ధన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకోగా, 1955 మందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

# బ్రిలియంట్‌లో జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

సారపాక, ప్రభాతవార్త :



గత 20 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2025 - 2026 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష రాయబోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు జిల్లా స్థాయి లో నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ నెల 22న ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మెంటల్ ఎబిలిటీ ,మ్యాథ్స్ మరియు లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని 5వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. నవోదయ మోడల్ పరీక్ష రాయబోయి విద్యార్థులు ఒకరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9866283566, 8142652005 సంప్రదించాలని తెలిపారు.

# అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు తక్షణమే మంజూరు చేయాలి

**- కార్పొరేషన్ పరిధిలో వర్కర్స్‌ను పెంచి పారిశుద్ధ పనులు చేపట్టాలి**

**- మాజీ కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ**



**కొత్తగూడెం టౌన్, జూన్ 20 - ప్రభాతవార్త:**

ఈనెల 23న కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. కొత్తగూడెం ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ నిరసన చేపడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెంలో అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుధ్య పనులపై దృష్టి సారించాలన్నారు. రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని చెప్పారు. వర్షపు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని వెల్లడించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేయాలన్నారు. జూన్ 20వ తేదీ దాటిన కొత్తగూడెంలో ఎక్కడ కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హరితహారం పథకాన్ని ఓ దీక్షలాగా చేపట్టారని గుర్తు చేశారు. పరిసరాల పరిరక్షణతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ప్రభుత్వానికి సూచన చేశారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**కొత్తగూడెం టౌన్, జూన్ 20 - ప్రభాతవార్త:**

స్కూల్ లో పోక్సో చట్టం/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, డ్రగ్స్ ప్రభావం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి టీమ్ ఎస్సై రమాదేవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్సై రమాదేవి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలిసి ఉండాలని బాల బాలికల, మహిళల రక్షణ చట్టాల గురించి తెలిపారు. పిల్లలు ప్రతిరోజు ఏం చేస్తున్నారు వారి నడవడికలో ఏమైనా మార్పు ఉంటే గమనిస్తూ ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాలు, శివీదిళీవీ యాక్ట్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చాలామందిని తెలిసినవారు ఉద్యోగస్తులు సైబర్ నేరాల బారినపడి ఎన్నో డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు ఆశ భయము అనే దృక్పథంతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాట్సప్ కు మరియు మెయిల్స్ కు వచ్చే ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని మీ వ్యక్తిగత మరియు బ్యాంకు వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు. ముఖ్యంగా మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పదే పదే ఫోన్ చేస్తే ఆ నెంబర్ను బ్లాక్ చేయాలని సూచించారు. అనుకోకుండా ఏదైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై నిఘ ఉంచాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల ప్రవర్తనను ప్రతిరోజు గమనిస్తూ ఉండాలన్నారు డ్రగ్ రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. మహిళలు పిల్లలు ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం లభిస్తుందని, మహిళలకి, అమ్మాయిలకి ఏదైనా సమస్య ఉంటే టీమ్ వాట్సప్ నెంబర్ ..8712682131..కి సమాచారం అందించాలని, సమాచారమ్ అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఫిరోజ్ సుల్తానా, షీటీం ఏఎస్సై నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశాలు

**- పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**

**కొత్తగూడెం, జూన్ 20 - ప్రభాతవార్త:**





జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని నందాతండా, ధన్ బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి పాల్గొన్నారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపి మాట్లాడుతూ... కాంగ్రెస్ పథకాలను వివరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి ఇంకా ముందుకు తీసుకుపోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్నారు. వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి, వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన మరియు సమగ్ర సుస్థిర తెలంగాణాను అభివృద్ధి పరచే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో ముందుకు నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు జేవిఎస్ చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీదేవి నాయక్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# చెస్ టోర్నమెంట్‌లో టిమ్ ఛాంపియన్ షిప్ సాధించిన జట్టును అభినందించిన జీఎం

**కొత్తగూడెం, జూన్ 20 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని జిఎం(పర్సనల్) వెల్ఫేర్అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఛాంబర్‌లో శుక్రవారం నాడు కోల్ ఇండియా స్థాయి లో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు మహానది కోల్ ఫీల్డ్స్(ఎంసిఎల్) ఆధ్వర్యంలో బసుంధర ఏరియాలో కోల్ ఇండియా ఇంటర్ కంపనీ చెస్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్ టిమ్ ఛాంపియన్ షిప్ సాధించిన టిమ్ మేనేజర్ కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, క్రీడకారులైన కే.శివ కుమార్, కే.రామ్‌లక్ష్మణ్ రెడ్డిలను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ శాలువాతో ఘనముగా సన్మానించారు. ట్రోఫీ ని మరియు ప్రసంశా పత్రాలను అంధించి వారిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, సీనియర్ పిఓ(పిఎం వింగ్) కే.శ్రీనివాస్, క్రీడకారులు కే.శివ కుమార్, కే.రామ్ లక్ష్మణ్, వెల్ఫేర్ పిఏ కే.వర ప్రసాద్, ఇజాజ్ షరీఫ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

**కొత్తగూడెం, జూన్ 20 - ప్రభాతవార్త:**

సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ ఛాంబర్‌లో శుక్రవారము నాడు కార్పొరేట్ పరిధిలోని పర్సనల్, సివిల్, ఎస్ పిసి, ఎలెక్ట్రికల్, ఫైనాన్స్ మెడికల్ డిపార్ట్మెంట్స్ అధికారులతో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేట్ ప్రధాన కార్యాలయము నందు నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల గురించి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ చర్చించారు. ఈ సంధర్భముగా ఆయన మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం 7.00 నుండి ఉదయం 7.45 వరకు కార్పొరేట్ ప్రధాన కార్యాలయము లో యోగా కార్యక్రమం నిర్వహించబడునని, ఈ కార్యక్రమం లో సింగరేణి కార్పొరేట్ పరిధిలోని అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు , స్పోర్ట్స్ మెంబర్స్ సామూహిక యోగా కార్యక్రమం లో పాల్గొంటారని, కావున వారికి ఎలాంటి ఆటంకం కలుగకుండా అన్నీ ఏర్పాట్లు చేయాలని డిపార్ట్మెంట్ల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ,వై.వి.ఎల్ వర ప్రసాద్, పి.వేణు గోపాల రావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, డివై.ఎస్ఈ (ఈ ఎం) ఏ.నరేష్, ఏఈ (సివిల్) బి.క్రాంతి, మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, ఎస్పి జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



# ఈ ప్రాంత పోడు రైతుల పక్షాన పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ

**- పోడు రైతులకు న్యాయం జరగడంలో సిపిఐ పాత్ర అమోఘం**

**- జలగం వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం కోసం సిపిఐ కృషి చేసింది**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

చంద్రుగొండ ప్రభాతవార్త:

ఈ ప్రాంత పోడు సాగు దారులకు పట్టాలివ్వాలని ప్రభుత్వం పై నిరంతరం పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జడ శ్రీను, పలగాని రామకృష్ణ, అధ్యక్షతన రెండు మండలాల స్థాయి సిపిఐ పార్టీ మండల మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతం పోడుసాగు దారు రైతులకు అండగా ఉండి కేసులు నిర్బంధాలను ఎదిరించి ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగేలా చూసామన్నారు. అలాగే జలగం వెంగళరావు ప్రాజెక్టు పూర్తిగా గిరిజన ప్రాంత రైతులకు ఉపయోగకరమైన ప్రాజెక్టు అని




అలాంటి ప్రాజెక్టు తెగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని. ఈ విషయాన్ని సిపిఐ పార్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇలా ఏ సమస్య ఉన్న మొట్టమొదటిగా ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. అనంతరం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చంద్రుగొండ మండల కార్యదర్శిగా బొర్రా కేశవరావు, మూడో సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు, సహాయక కార్యదర్శిగా కుర్సం రాములు, గంగుల లక్ష్మినారాయణ. మండల కమిటీ సభ్యులుగా 15 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శిగా ఉకే నారాయణ, సహాయక కార్యదర్శిగా పలగాని రామకృష్ణ, తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్డి సలీం, రాష్ట్ర సమితి సభ్యులు నారాటి ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు, గార్లపాటి రామనాథం, నేరెళ్ళ రమేష్, చంద్ర నరేంద్ర కుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల క్లెయిమ్

**- అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**- టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత: సతీష్ జక్కుల**




కొత్తగూడెం క్రైం, జూన్ 20 - ప్రభాతవార్త:

పోలీస్ కానిస్టేబుల్ తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పాల్వంచ డిఎస్పి ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించేవారు. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ.28,761 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. 13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మీ జనవరి 8న క్లెయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లెయిమ్ మొత్తం రూ.1,00,00,000/ (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మీ బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరిగింది.

**- టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత...**

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ... ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి. ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్ రాహుల్ వెంకటేష్, లీడర్స్ తానికొండ నాగేంద్ర రెడ్డి, కొచ్చెర్ల కమలరాణి, భూక్యా తారాప్రసాద్, దేవునూరి శివప్రసాద్, కొర్ర రాములు, ఆనంద్ వర్ధన్, అనిల్ శివలీల, జాడి సుమన్, నాగలక్ష్మీ, పావని, మహేష్ పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# జీఎం కార్యాలయంలో యోగా బూట్ క్యాంపు

**- పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు**

రుద్రంపూర్, జూన్ 20 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా శుక్రవారం యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ యోగ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణ శిబిరాలు శారీరకమానసిక ప్రశాంతతకు, దృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు



తెలియజేశారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజిఎం(ఐఈడి) ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి. సత్యనారాయణ, బి. మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకుడికి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు

పాల్వంచ టౌన్, జూన్ 20 - ప్రభాతవార్త:



భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య కృషితో సీఎస్ఆర్ నిధులనుండి దివ్యాంగులకు కేటాయింపబడిన 70స్కూటీలలో 3 స్కూటీలు పాల్వంచ పట్టణానికి చెందిన లబ్ధిదారులు అందుకున్నారు. ఇందుకు సహకరించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు ను మర్యాదపూర్వకంగా పట్టణ కాంగ్రెస్ కార్యాలయం లో కలిసి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమ్మరాజు విజయ్, జల్లారపు నాగేశ్వర రావు, సాంబయ్య, లింగ్యా నాయక్, వేమా రాంబాబు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, రూరల్ కాంగ్రెస్ నాయకులు సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన డిప్యూటీ సీఎం

లక్ష్మీదేవిపల్లి, జూన్ 20 - ప్రభాతవార్త:



కొల్లి ఫౌండేషన్ సేవలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశంసించారు. శుక్రవారం ప్రజా భవన్‌లో కొల్లి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కల్పన చౌదరి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాల గురించి వివరణ ఇచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మహిళ సాధికారత వంటి సమాజానికి అత్యంత అవసరమైన రంగాల్లో కొల్లి ఫౌండేషన్ చేస్తున్న కృషిని డిప్యూటీ సీఎం గారు అభినందించారు. “ఇవి సమాజ మార్పుకు దోహదపడే సేవా కార్యక్రమాలు. మీరు చేస్తున్న సేవా కృషికి ప్రభుత్వం తరఫున భవిష్యత్తులో తప్పక సహకారం అందుతుంది,” అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు, పలువురు కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

# ధర్తీ ఆబా జన భగీదారి అభియాన్ గ్రామసభ

లక్ష్మీదేవిపల్లి, జూన్ 20 - ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని అనిసెట్టిపల్లి పంచాయతీలో ధర్తి ఆభా జన భగీదారి అభియాన్ గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో గిరిజన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఐటీడీఏ ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీవో, ఏపీఎం, ఆర్ఐ, మెడికల్ ఆఫీసర్, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



# హై కేర్ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**- హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి**

మధిర జూన్ 20 ప్రభాతవార్త :

మధిర పట్టణంలో దశాబ్ద కాలంగా సేవలను అందిస్తున్న హైకేర్ యాజమాన్యం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఆర్ రఘురామిరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి, స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తో పాటు ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు జంగా నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలతో మధిర నియోజకవర్గ పరిధిలోని నే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఐ కేర్ యాజమాన్యం కృషి చేస్తుండడం పట్ల మంత్రి పొంగులేటి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఇదే పరంపరను కొనసాగిస్తూ అతి తక్కువ ఖర్చుతో పేద వర్గాలకు వైద్య సేవలను అందించాలని, అత్యవసరమైతే తప్ప



తమ వద్దకు వచ్చిన కేసులను వేరే ప్రాంతాలకు మెరుగైన వైద్యం పేరుతో రిఫర్ చేయకుండా తమ పరిధిలోనే స్వస్థత చేకూరేలా ఆస్పత్రి వైద్యులు సిబ్బంది కృషి చేయాలని పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధులు అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కె.వి.ఆర్ రాంబాబు, స్థానిక వైద్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే ద్నేశ అభివృద్ధిలో నడుస్తుంది

**- ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయ కుమార్**

బోనకల్, ప్రభాతవార్త

:మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్ అన్నారు. ఎఫర్ట్ సంస్థ బాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో నిర్వహించిన ఉయ్ లీడ్ ప్రోగ్రాం ను గోవిందాపురం ఎల్ గ్రామంలో స్థానిక రైతు వేదిక నందు గార్లపాడు, లక్ష్మీపురం, గోవిందాపురం గ్రామాలకు చెందిన మహిళలకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉయ్ లీడ్ కోఆర్డినేటర్ అంబేద్కర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్నటువంటి మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా తమ సంస్థ ఎఫర్ట్ సంస్థ భాగస్వామ్యంతో మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వచ్చిన సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సి టైజేషన్ మరియు ప్రస్తుత రాజకీయాలలో మహిళల పోషించాల్సి న ప్రముఖ పాత్ర గురించి అవగాహన కలిగించారు. జెండర్ ఈక్వాలిటీ గురించి మొదటగా కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేస్తూ బాలబాలికలను సమానంగా చూసినప్పుడే పిల్లలు దాని యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్ల



గురించి తెలుపుతూ దానితోపాటు మహిళల ప్రాతినిధ్యం ఉన్నచోట ఆ మహిళ సంబంధికుల పాత్ర లేకుండా ఆ మహిళలే స్వతంత్రంగా వ్యవహరించేలా తీసుకోవాల్సి న చర్యల గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో లింగ వివక్షకు తావు లేకుండా మగవారితో పాటుగా ఆడవారిని కూడా ప్రోత్స హించినట్లయితే మగవారితో పాటుగా అన్ని రంగాలలో మహిళలు రాణించే అవకాశాలు ఉన్నాయని ఆ విధంగా మహిళాభివృద్ధి జరిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో పరిపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. సంస్థ బాధ్యులు ఎం కరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా గ్రామస్థాయిలో ఉన్న మహిళలకు తమ సంస్థ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు డా. లక్ష్మీకాంతమ్మ, అరుణ, రాణి, లాల్ బి ఉష మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు పేరుతో పాఠశాలల విలీనం సరికాదు

**- పిఆర్టియు జిల్లా నాయకులు ఆర్.రంగారావు, బ్రహ్మరెడ్డి**

మధిర జూన్ 20 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, కానీ ఈసాకుతో ప్రభుత్వ పాఠశాలల విలీనం చేయడం సరైనది కాదని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు అసోసియేట్ అధ్యక్షుడు



ఆర్.బ్రహ్మ రెడ్డి పేర్కొన్నారు. పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు, ఫండ్ కాంపెయినింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోరామచంద్రాపురం ,జాలిముడి మల్లారం, సిరిపురం, మాటూరు, మర్లపాడునిదానవపురం ,జిలుగుమాడు తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదు దశాబ్దాలుగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి పి ఆర్ టి యు ఎంతో కృషి చేసిందని భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటామని పేర్కొన్నారు. పబ్లిక్ స్కూల్ స్థాపన పేరుతో పాఠశాలలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలనే అభివృద్ధి చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించి సంఘం కు అండగా నిలిచిన ప్రతి ఉపాధ్యాయునికి, అధ్యాపకునికి ధన్యవాదాలు తెలిపారు. సీపీఎస్ రద్దు ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు మంజూరు, పీఆర్సీ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలె సుధాకర్ , జిల్లా భాధ్యులు రవికుమార్,కొమ్ము శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు ఎస్కే మదార్, తూమాటి కృష్ణారెడ్డి, నాయకులు కొలగాని ప్రసాదరావు,శాంత బాబు, మల్లెల శ్రీనివాస్,బాబు రాజా ,శ్యామల రావు ఎం. నాగేశ్వరరావు రుద్రపోగు శ్రీను పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన పొంగులేటి

మధిర జూన్ 20 ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మడుపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి బాలకృష్ణ (బాలు) ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు, దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారామిరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి, సోమ రవికాంత్ లతో కలిసి బాలు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నేతలు

**- ఏడాదిన్నరలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు**

**- విలేకరుల సమావేశంలో సూరంశెట్టి కిషోర్**

మధిర జూన్ 20 ప్రభాతవార్త :



పదేళ్ళ టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జరగని అభివృద్ధి ఏడాదిన్నర కాలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో కోట్లాది రూపాయలతో జరుగుతున్న పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషోర్ విమర్శించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టిఆర్ఎస్ నాయకుడు మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు చేసిన విమర్శలపై ఘాటుగా ప్రతిస్పందించారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతూ ఉంటే దాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిపై నిందలు వేయటమే పనిగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పేరుతో ఆర్థిక చేయూతను అందించేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రజలకు మాయమాటలు అమలు గాని హామీలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీసి మోసగించారని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చెప్పట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రైతు బంధు, 500 లకే గ్యాస్ ఇలా 6 గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. పదేళ్ల కాలంలో కనీసం మధిర పట్టణంలోని ఆర్ఓబికి మరమ్మతులు చేయించడం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధికి చేతకాలేదని, ఆ కాలంలో చేపట్టిన ట్యాంక్ బండ్ లాంటి అరకొర అభివృద్ధి కార్యక్రమాలు మూన్నాళ్ళ ముచ్చటగా మారి నాణ్యత లోపాలతో వెక్కిరిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ హయాంలో సాగు తాగునీటి అవసరాల కోసం నిర్మించిన జాలిముడి ప్రాజెక్టుకు పదేళ్ల కాలంలో కనీస నిధులు సమకూర్చే స్థాయి లేక దానిని నిర్వీర్యం చేసిన ఘనత కమల్ రాజుది అని విమర్శించారు. వంద పడకల ఆసుపత్రి ని అరకొరగా పూర్తి చేసి ప్రారంభించాలని తహతహలాడిన ఆయన వంద ఆసుపత్రిలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించలేదని అన్నారు. ప్రస్తుతం నిధుల కేటాయింపుతో పనులు కొనసాగుతున్నాయని అన్నారు. మధిర మున్సిపాలిటీలో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులను పక్కనపెట్టి పెత్తనం చేసి అభివృద్ధి భాధ్యత తనది అంటూ ప్రచారం చేసుకున్న కమల్ రాజ్ ప్రజలను మభ్యపెట్టి మోసగించిన ఘనత ఆయనదేనన్నారు. ఏడాదిన్నర కాలంలో మధిరను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపి మోడల్ నియోజకవర్గంగా ఎడ్యుకేషన్ హబ్ ఐటీ హబ్, రహదారుల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, లిఫ్టుల నిర్మాణాలు, మోడల్ స్కూల్ పబ్లిక్ స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణాలు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం వంటి పనులు శరవేగంగా ప్రతి మండలంలో కొనసాగుతున్నాయని వీటిని చూసి ఓర్వలేని టిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు భట్టి విక్రమార్క పై ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం వారి రాజకీయ అనైతికత విధానాలకు నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనేతరుల కబంధ హస్తాల్లో ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్‌లు

-అనుమతులు గిరిజనుడి పేరుమీద ...
-షాపు నిర్వహణ ఏమో గిరిజనేతరుడిది
-ఐటిడిఏ అధికారుల కన్నుసన్నల్లోనే ?
-సంబంధిత అధికారుల మౌనం వెనుక మర్మమేమిటో ?
-నష్టపోతున్న అర్హులైన గిరిజనులు





భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : గిరిజనులు ఆర్థికంగా ఎదగాలనే మహోన్నత లక్ష్యంతో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలం ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కేంద్రాల్లో షాపింగ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేసింది. వాటి నిర్వహణకు అనుమతులు కేవలం గిరిజనులకే కల్పించాల్సి ఉంది. కానీ అటువంటి షాపింగ్ కాంప్లెక్స్‌లు గిరిజనేతరుల కబంధ హస్తాల్లో మగ్గిపోతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు ప్రబుద్ధులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కల్లిబొల్లి మాటలతో మభ్య పెట్టి గిరిజనుల



పేరుపై లైసెన్సులు తీసుకుని వారి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని కొందరు ఆదివాసీ, గిరిజనులు వాపోతున్నారు. గిరిజనులకు కల్పించే పథకాలను సైతం వారి రాజకీయ ప్రముఖుల అండద ండలతో కాజేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ... భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ ప్రధాన కేంద్రంలో ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజనుల కొరకు నిర్మించిన ఐటిడిఏ కాంప్లెక్స్ లలో కొందరు గిరిజనేతరులు చొరబడి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనేక యేండ్లుగా ఇక్కడే తిష్ట వేసి తమ రాజకీయ, ప్రముఖుల అండతో ఎవరూ మమ్మల్ని కదిలించలేరనే ధీమాతో వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు వారి వ్యాపార నిర్వహణ కొరకు షాపింగ్ కాంపెక్స్ ల మధ్య గల సందులో పటిష్ఠ పైకప్పును వేశారంటే అతిశయోక్తి కలుగక మానదు.

**-ఐటిడిఏ అధికారుల కన్నుసన్నల్లోనే ?**

ఇంత జరుగుతున్నా ఐటిడిఏ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.అధికారుల మౌనానికి కారణం గిరిజనేతరులు ఇచ్చే ముడుపులకు దాసోహం అయ్యారా ..? లేదా రాజకీయ ప్రముఖుల ఒత్తిళ్ళ అనే అంశం ప్రశ్నార్ధకం. గిరిజనేతరులకు మరియు అధికారులకు మధ్య అనుకువగా ఉండే గిరిజనుడి పేరిట లైసెన్స్ మంజూరు చేసి వ్యాపారం నిర్వహించుకునేందుకు అనుమతులు ఇస్తున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేదా అధికారులకు తెలియకుండా లైసెన్స్ పొందిన వ్యక్తి అత్యుత్సాహంతో అద్దెకు ఇస్తే విచారణ చేసి చర్యలు తీసుకోకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఒక్కసారి ఇటువైపు వచ్చి పరిశీలించినా బండారం బయట పడుతుందని, కానీ ఒక్కసారి అయినా సంబంధిత అధికారులు వచ్చి ఆరా తీసిన పాపాన పోలేదని పేర్కొంటున్నారు.

**-నష్టపోతున్న అర్హులైన గిరిజనులు**

ఐటిడిఏలోని కొందరు అధికారులు నిర్వాకం నిబద్ధత, నిజాయతీ గల ప్రాజెక్టు అధికారులపై మాయని మచ్చలా పడే అవకాశం లేకపోలేదని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అనేకమంది గిరిజన మహిళలు తమకు వ్యాపారం నిర్వహించుకునేందుకు చోటు లేక ఫుట్‌పాతులపై వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, ప్రతి రోజు ఉదయం అదే సెంటర్‌లో రోడ్డుపై కూర్చోని పండ్లు, కూరగాయలు అమ్ముకుంటూ కనిపిస్తుంటారని అటువంటి వారికి కాంప్లెక్స్‌లు కేటాయించి న్యాయం చేయాలని కోరుతున్నారు. గిరిజనుల సంక్షేమం కొరకు అనేక రకాలుగా పాటుపడుతున్న ఐటిడిఏ పీవో ఒకసారి ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్‌లపై ఆరా తీయాలని, షాపుల నిర్వహణ చేయలేని గిరిజనులకు సంబంధిత అధికారులు ఎటువంటి విచారణ లేకుండా లైసెన్స్‌లు ఎలా మంజూరు చేశారు ..? షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణను గిరిజనేతరులు చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదో విచారించి తగు చర్యలు తీసుకొని అర్హులైన గిరిజనులకే షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని పలు గిరిజన సంఘ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం

- సివిల్స్ లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు
- ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- సింగరేణి సీఎండీ బలరాం వెల్లడి



కొత్తగూడెం, జూన్ 20 – ప్రభాతవార్త: దేశంలోనే ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలైన సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సా హం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్‌ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోతులూరి కుంట చెరువు'కు పొంచి ఉన్న ప్రమాదం..



- చెరువును కబ్జా చేసిన కాంగ్రెస్ నేత...
- చెరువును పంట పొలాలంగా మార్చిన రెవెన్యూ సిబ్బంది
- అడ్డుకున్న స్థానికులపై దాడులు
- బీడు భూములుగా మారనున్న ఆయకట్టు పొలాలు
- ఆందోళనలో ఆయకట్టు రైతన్నలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ డీఈ



కొత్తగూడెం, జూన్ 20 – ప్రభాతవార్త: కబ్జా దారుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ఖాళీ జాగాలు కనిపిస్తే చాలు వెంటనే వాటిని ఆక్రమించుకొని తమ పేరు మీద మార్చుకునే ప్రబుద్ధుల్ని ఇప్పటి వరకు చూశాం.. కానీ ఇక్కడ మాత్రం నేరుగా చెరువునే మింగేయాలని చూస్తున్నాడు ఓ కాంగ్రెస్ నేత. ఈ మాట వింటుంటే విడ్డూరంగా ఉంది కదా... కానీ ఇదే నిజం. ఎందుకంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ పరిధిలో ఉనన పోతులూరి కుంట చెరువుకు ప్రమాదం పొంచి ఉందని చెప్పక తప్పదం లేదు. ఎందుకంటే ఓ కాంగ్రెస్ నాయకుడు ఏకంగా చెరువును చదును చేయించుకొని పంట పొలాలుగా మార్చుకుంటున్నారు. ఇదేమిటనీ స్థానికులు, ఆయకట్టు రైతులు అడ్డుకుంటే వారిపై దాడులకు పాల్పడుతున్నారు. ఆయకట్టు పొలాలు బీడు భూములుగా మారుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదేమిటని అడిగినందుకు అధికార బలం, ధన బలంతో అడ్డుకొని తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.

**– చెరువును కబ్జా చేసిన కాంగ్రెస్ నేత...**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువులను, కుంటలను ,వాగులను ,పరిరక్షించుకునేందుకు హైడ్రా పేరుతో చర్యలు చేపడుతూ ఆశించిన ఫలితాలు రాపడుతుంటే మరోపక్క జిల్లాలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనబడుతుంది. తనకున్న పలుకుబడి... మంత్రులతో ఉన్న సంబంధాలను అడ్డుగా పెట్టుకుని సుమారు 70నుంచి 80 ఎకరాల పంట పొలాలు వ్యవసాయం కోసం ఆధారపడే పది ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిబ్‌పేటలోని పోతులూరి కుంట చెరువును కబ్జా చేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గరీబ్ పేట గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామపంచాయతీలో సర్వేనెంబర్1025, 1059 మధ్యలో సుమారు 10 ఎకరాల్లో విస్తరించి ఉన్న పోతులూరి కుంట చెరువు నీటిని ఆధారంగా చేసుకొని కరకట్ట కింద ఉన్న సుమారు 70 ఎకరాలలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న రైతులు ఇప్పుడు వ్యవసాయానికి నీళ్ల లేక తమ పొలాలు బీడు బారిపోయే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు.



**– 'పోతులూరి కుంట చెరువు'కు పొంచి ఉన్న ప్రమాదం...**

ఇప్పటి నుంచి కాదు తమ తాత ముత్తాతల కాలం నాటినుండి వర్షపు నీటి ఆధారంగా ఏర్పడిన ఈ చెరువు పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఉన్నట్టుండి చెరువును కబ్జా చేస్తే తమ పరిస్థితి ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా లేని భూములు ఇప్పుడు ఎక్కడి నుంచి వచ్చాయని, అది కూడా చెరువులో ఎలా ఉంటుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన ఒక కాంగ్రెస్ నేత కబ్జా చేయడమే కాకుండా దానికి సంబంధించిన 1045 సర్వే నెంబర్ తో ప్రభుత్వ పట్టా ఉందంటూ చెప్పడంతో ఆశ్చర్యపోయినట్లు స్థానిక రైతులు తెలిపారు. గత ఐదు రోజుల క్రితం డోజర్ తో చెరువు ప్రాంతాన్ని చదును చేస్తుండగా అడ్డుకున్న స్థానికుల పై తన అనుచర గణంతో దాడి చేయించి దర్జాగా చెరువు చుట్టూ కంచ నిర్మించారు. ఈ దాడి ఘటనపై స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు సైతం చేసినట్లు స్థానిక రైతులు తెలిపారు. సంబంధిత ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి వ్యవసాయానికి ఉపయోగపడే చెరువును కబ్జా కోరల నుండి విడిపించాలని కోరారు.

**– పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ డీఈ**

ఈ విషయమై ఇరిగేషన్ డీఈ భాస్కర్‌రావును వివరణ కోరగా... మా వద్ద ఉన్న ఆధారాలను బట్టి 3.2 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇది ఎన్నో ఏళ్ల నుంచి పాత చెరువు. అయితే పనులను అడ్డుకున్నాం. రైతులు మాకు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం అక్కడికి చేరుకొని పనులను ఆపించివేశాం. తహసీల్దార్‌కు, పోలీసులకు సమాచారం అందించాం. వెంటనే ఆర్ఐతో పాటు పోలీసులు కూడా అక్కడికి చేరుకొని పనులను అడ్డుకొని యంత్రాలను పంపించాం. దీనిపై ఫిర్యాదు చేశాం. రెవెన్యూ అధికారులు రికార్డుల ప్రకారం చెప్పాల్సి ఉంటుంది. ప్రైవేట్ ల్యాండ్, లేదా గవర్నమెంట్ ల్యాండ్ అనేది రెవెన్యూ వారు తేల్చి హద్దులు పెట్టాలని చెప్పాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటర్‌బాడీ కాబట్టి ఎవరూ దానిని ముట్టుకునే అవకాశం లేదు. అందుకే మేము దీనిపై ఫిర్యాదు చేయడం జరిగింది.

అదే విధంగా ఈ విషయమై సుజాతనగర్ తహసీల్దార్‌ను వివరణ కోరగా... మూడెకరాల 20 కుంటల విస్తీర్ణంలో ఉంది. చర్యలు తీసుకుంటాం. ఆక్రమణకు గురైనట్టు తెలిస్తే సదరు వ్యక్తి ఎవరైనా కానీ వారిపై చర్యలు తప్పవు. రైతుల ఆయకట్టు పొలాలకు నీటిని అందించే చెరువు కబ్జాకు గురికాకుండా, ముున్ముందు ఎవరు ఆ చెరువు వైపు కన్నెత్తి చూడకుండా చర్యలు తీసుకుంటాం.

# సమర్ధవంతంగా ఫైల్స్ క్లియర్ చేయాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
-కలెక్టరేట్ పరిశుభ్రంగా ఉంచుకోవాలివిధులకు సకాలంలో హాజరు కావాలి
-ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతను అధికారులు అంది పుచ్చుకోవాలి
-కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ 20, ప్రభాత వార్త : అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కలెక్టరేట్ లో పని చేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రజలకు, అధికారులకు మంచి వారధిగా సిబ్బంది పని చేయాలని అన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి వచ్చే ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేదని, మన పరిధిలో సమస్య పరిష్కారం ఐతే వెంటనే చేయాలని, లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని, లబ్దిదారునికి ఎందుకు ఆ పని చేయలేక పోతున్నామో కారణాలతో కూడిన లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించే ధోరణితో అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఆఫీస్ సబార్డినేట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, అనుమతి తీసుకుని మాత్రమే సెలవుపై వెళ్లాలని అన్నారు. కలెక్టరేట్ లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని, కలెక్టర్ టాయిలెట్ ఎంత నీట్ గా మెయింటైన్ చేస్తామో పబ్లిక్ టాయిలెట్స్ కూడాను అలాగే మెయింటైన్ చేయాలని, టాయిలెట్స్ ఎవరు ఎప్పుడు క్లీన్ చేయాలో సిబ్బంది షెడ్యూల్ తయారు చేయాలని



అన్నారు. కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రోటోకాల్ పకడ్బందీగా అమలు చేయాలని, సీఎం, మంత్రుల మీటింగ్, పబ్లిక్ ప్రోగ్రాం, జిల్లా స్థాయి సమీక్షలకు పాటించాల్సిన ప్రోటోకాల్, ఫుడ్, ఆహ్వానం, సౌండ్, మినిట్స్ తయారు చేయడంపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ తయారు చేసి, ప్రతి అధికారికి వారి వారి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లా పరిపాలనలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి సులువుగా పనులు ఏ విధంగా పూర్తి చేయగలుగుతామో వివరిస్తూ అధికారులకు త్వరలోనే వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తు లో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని, ఆధునిక సాంకేతికతను అధికారులు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ విభాగాలకు చెందిన సెక్షన్ ఇంచార్జి లను పరిచయం చేసుకుని వారు నిర్వహిస్తున్న విధులపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మ శ్రీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు జిల్లాజట్టు ఎంపిక

జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వెల్లడి

ఖమ్మం జూన్ 20, ప్రభాత వార్త:



ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హైదరాబాద్ లిటిల్ ఫ్లవర్స్ హై స్కూల్ లో జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా జట్టును ప్రకటించింది. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ నుంచి ఎంపికైన వారి వివరాలను వెల్లడించారు. బాలురు 13 సంవత్సరాలు షేక్ సాహెల్ ఫజల్ ( సర్వజ్ఞ) బాలుర 15 సంవత్సరాలు గౌరిశెట్టి చార్విక్ స్థితప్రజ్ఞ (హార్వెస్టర్ స్కూల్ ) ( సర్వజ్ఞ)బాలుర 17 సంవత్సరాలు పరిటాల జ్వలిత్ ( నూరిడ్జ్ హై స్కూల్ )ఎండి అనస్ (శ్రీ చైతన్య స్కూల్) సాత్విక్, రాధాకృష్ణ ( పాల్వంచ) 19 సంవత్సరాల బాలురు పిట్టల మోహిత్ కృష్ణ ( హార్వెస్ట్ జూనియర్ కాలేజ్) 13 సంవత్సరాల బాలికల జట్టులో బొంతు సాయి( చైతన్య టెక్నో స్కూల్ ) శివాని 17 సంవత్సరాల బాలికల విభాగంలో అమృత (హార్వెస్ట్ జూనియర్ కాలేజ్ ) గద్దల సిరి (ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ) ఎంపికైన విద్యార్థులను జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ మరియు కార్యదర్శి సాంబమూర్తి ప్రకటించారు ఎంపిక కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు షేక్ మజ్హార్, పరిటాల చలపతి, గద్దల రామారావు రెడ్డి సాయి శివ, అజయ్ పాల్గొన్నారు రాష్ట్ర స్థాయి పోటీల్లో వచ్చినటువంటి ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కోరారు

# రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకం

-రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిది: రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యు వజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్ క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది తో జరిగింది. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకు వెళుతుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని ,దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు . ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ...రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలతోటి యువజన కాంగ్రెస్ ముందుకు వెళుతుందన్నారు. ప్రతి యువజన కాంగ్రెస్ పని చేసి గుర్తుండి పోయేలా వనిచేయాలన్నారు. సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి రాహుల్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యాలయం నుండి మయూరి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెరిపోతుల అంజనీ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రూ. 530 . 55 లక్షల లాభాల్లో డిసిసిబి

- సహకార సంఘాల్లో ఎరువుల కొరత
-లోన్ తీసుకున్న రైతుల డిపాజిట్లు రిటన్ ఇవ్వాలని తీర్మానం
-రైతుల గ్రూప్ ఇన్సూరెన్స్ 50 వేల నుంచి లక్షకు పెంచుతూ నిర్ణయం
-డిసిసిబి మీటింగులో డీసీఎంఎస్ పై రగడ




ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఈ ఆర్థిక సంవత్సరంలో 530.55 కోట్ల లాభాలు గడించిందని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో ఎన్ వెంకటాదిత్య తెలిపారు. డిసిసిబి 127 వ మహాజన సభ శుక్రవారం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఈవో ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లావాదేవీలను వివరిస్తూ మహాసభ ఏజెండాలోని అంశాలను వివరించారు. బ్యాంకు లాభాలు ఆస్తులు అప్పుల వివరాలను తెలియజేశారు. ఆడిట్లో డిసిసిబికి ఏ గ్రేడ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత మహాసభ సమావేశంలో చేసిన తీర్మానాలు ధృవీకరించటం గురించి 2024 25 ఆర్థిక సంవత్సరం నివేదికను ప్రవేశపెట్టారు. మహాజనసభలో ప్రధాన చర్చనీ అంశాల్లో ఖమ్మం పరిధిలోని ఖమ్మం రూరల్ బ్రాంచ్ లో సెక్షన్ 51 ఎంక్వయిరీ రిపోర్టు ఖమ్మం ప్రధాన కార్యాలయంలో కార్ లోను సెక్షన్ లో జరిగిన సెక్షన్ 52 ఎంక్వయిరీ రిపోర్టు సమర్పించుట గురించి ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. ప్రధానంగా రైతులు పంట రుణాలు తీసుకున్న సందర్భంలో పెట్టుకున్న డిపాజిట్లు బ్యాంకులు తిరిగి ఇవ్వడం లేదని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. రైతులు రుణాలు రెన్యువల్ చేసుకోవడం జరిగినప్పటికీ తాము డిపాజిట్ చేసిన 3 వేలు, 4 వేలు తమ అవసరానికి ఇవ్వాలని కోరితే ఇవ్వడంలేదని అలా రైతులకు ఇవ్వాలని మహాసభలో తీర్మానం చేయడానికి సభ్యులంతా ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. .... అందుబాటులో లేని ఎరువులు... సహకార పరపతి సంఘాల్లో రైతులకు అవసరమైన కొన్ని రకాల ఎరువులు అందుబాటులో లేవని సభ్యులు తెలిపారు పొటాష్, డి ఏ పి, సూపర్, రావడం లేదన్నారు. కొన్ని ఎరువులు బయట తెప్పించి రైతులకు ఇవ్వాల్సి వస్తుందని సభ్యులు పేర్కొన్నారు. ..... డిసిసిబి సమావేశంలో డీసీఎంఎస్ పై రగడ. ... ఇది ఇలా ఉంటే డిసిసిబి జనరల్ బాడీ సమావేశంలో డీసీఎంఎస్ నిర్వహణపై సభ్యులు డిసిఓ ను నిలదీశారు. డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు మృతి చెందిన తర్వాత ఇంతవరకు డీసీఎంఎస్ కు సమావేశం నిర్వహించలేదని ఐదు ఏళ్ళుగా సమావేశం ఎందుకు నిర్వహించలేదని నిలదీశారు. అదేవిధంగా ధాన్యం సేకరణ కేంద్రాలు డీసీఎంఎస్ కు అప్పచెప్పాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. 40 కేంద్రాలు డీసీఎంఎస్ పరిధిలో ఉన్నాయని కానీ డీసీఎంఎస్ పని విధానం సరిగా లేదని విమర్శించారు. మధురలో డీసీఎంఎస్ కు చెందిన విలువైన స్థలం అన్యాక్రాంతమైందని ఖమ్మంలోని స్థలాలు కూడా ఆక్రమణలకు గురి అవుతున్నాయని దాన్ని పట్టించుకునే నాధుడే లేదని వారు నిలదీశారు. అదేవిధంగా డిసిసిబి జనరల్ బాడీ సమావేశంలో మినిట్స్ బుక్ మైంటైన్ చేయకపోవడం పై కూడా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చర్చకు తెచ్చిన అంశాలు సాధారణ నోటు పుస్తకం పై రాస్తారా ఇదేనా మీరు ఇచ్చే మర్యాద అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ..... అందరి సహకారంతో అభివృద్ధి లో డిసిసిబి... చైర్మన్ దొండపాటి.... డిసిసిబి పరిధిలో ఉన్న సొసైటీ అధ్యక్షులు డైరెక్టర్లు ఉద్యోగులు అందరి సహకారంతో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధి పథంలో పయనిస్తుందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా సహకార శాఖ అధికారి, బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రార్ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఓ జి గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, సొసైటీ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న సీపీఐ మహాసభలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః



ఈ నెల 26న మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెరా కళ్యాణ మండపం నందు సీపీఐ మణుగూరు మండల, పట్టణ మహాసభలు నిర్వహిస్తున్నట్లు, ఈ సభలకు పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల, పట్టణంలోని రాజుపేట, ముత్యాలమ్మనగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. ఈ నెల 26న జరిగిన మహాసభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాష హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్, జక్కుల రాజబాబు, శ్రీకాకులం వీరమల్లు, సంపత్, గడ్డం వెంకటేశ్వర్లు, కనితి సత్యనారాయణ, వేర్పుల నరేష్, సుధాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్యశిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజీపేట గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 97మందికి సింగరేణి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం సీజనల్‌వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టర్ వెంకటరమణయ్య, యు.భవాని, పి.నాగసాయి, సేవాకోఆర్డినేటర్ మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్కం బ్రదర్స్ సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః



మణుగూరుకు చెందిన జర్నలిస్ట్ మందపాటి జగన్నాధ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో అతని కుమారుడు చదువు నిమిత్తం మణుగూరు వేణు రెస్టారెంట్ అధినేతలు లక్కం బ్రదర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.12వేల విలువగల పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూ అందజేశారు. ఈ సందర్భంగా వేణు రెస్టారెంట్ అధినేతలు లక్కం లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, రాము, నాగరాజులకు మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ తరుపున ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టు జగన్నాధరాజు భార్యకు ఎక్స్‌లెంట్ విద్యాసంస్థలో ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు అతని కుమారునికి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందజేస్తామని ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల అధినేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కం లక్ష్మీనారాయణ, యూసఫ్‌షరీఫ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయ సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః




మణుగూరు మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం వర్షాకాలానికి ముందస్తు జాగ్రత్తచర్యల్లో భాగంగా అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణుగూరు మండల, పట్టణంలోని కోడిపుంజులవాగు, మొట్లవాగు, కట్టువాగుల నుంచి వచ్చే వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలకు ముప్పుగా మారుతున్నందున వాటిని ఎదుర్కొనేందుకు తగిన నివారణ చర్యలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించే దిశగా చర్చించారు. అదేవిధంగా వర్షాకాలంలో ప్రమాదాల నివారణ, ముంపు నివారణ చర్యలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం వంటి అంశాలపై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ఉండి నివారణకు తగిన చర్యలు తీసుకొని ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించినట్లు మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఇరిగేషన్ డీఈ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతిపత్రాలు అందజేయాలి

- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి

వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి




మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః

సింగరేణి సంస్థ యాజమాన్యం అర్హతగల ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడ్ పదోన్నతి పత్రాలు సకాలంలో అందజేయాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు పదోన్నతి పత్రాలు సకాలంలో అందజేయడం వలన వారంతా ఉత్సాహంగా కష్టించి పనిచేస్తారని తెలిపారు. ఇంతకుముందు టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో ఈపీ ఆపరేటర్లకు పదోన్నతి పత్రాలు సకాలంలో అందించినట్లు ఆయన తెలిపారు.

## సోలార్ ప్లాంటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సోలార్‌ప్లాంటు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏరియా సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా సోలార్ ప్లాంటులో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని, సకాలంలో వేతనాలు కూడా ఇవ్వడంలేదన్నారు. సకాలంలో వేతనాలు ఇవ్వాలని యాజమాన్యాన్ని అడిగితే కార్మికులను వేధిస్తున్నారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సతీష్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




## రైతుల సహకారంతో విజయవంతంగా భూభారతి సదస్సులు

- తహశీల్దార్ గోపాలక్రిష్ణ



పినపాక ప్రభాతవార్త, జూన్ 20:

భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకు రావడం జరిగింది. భూభారతి చట్టంపై రైతులు అవగాహన కల్పించడమే కాకుండా స్థానిక రైతుల భూ సమస్యల పరిష్కరించే నేపథ్యంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో మండల పరిధిలో జూన్ 3 నుంచి 19 వరకు భూభారతి సదస్సులను రైతుల సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు తాసిల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సదస్సులపై తహశీల్దార్ గొంది గోపాలక్రిష్ణ శుక్రవారం మాట్లాడుతూ మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో జూన్ 3 నుంచి 19 వరకు భూభారతి సదస్సులు నిర్వహించామన్నారు. అన్ని గ్రామాల ప్రజలు,రైతులు రెవిన్యూ సదస్సులను వినియోగించుకున్నట్లు అయన తెలిపారు. సదస్సులో వారసత్వ భూములు, మ్యుటేషన్, ఆర్ వో ఆర్ లో మార్పులు చేర్పులు, నిషేధితభూములు, సాదాబైనామాలు, భూ సంబంధించి మండల వ్యాప్తంగా 4,377 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను డిజిటల్ రూపంలో నమోదుచేసిన అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారం చేస్తామన్నారు.

## న్యాయ చైతన్య సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః




మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మణుగూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి ఈ సదస్సులో పాల్గొని యువత డ్రగ్స్‌పట్ల జాగ్రత్తగా ఉండాలని లేనిపక్షంలో సర్వం కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. ప్రతిఒక్కరు డ్రగ్స్ నిర్మూలన కోసం కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, న్యాయవాదులు, అధ్యాపకులు అంకం సర్వేశ్వరరావు, పోశం భాస్కర్‌రావు, రుద్ర వెంకట్, సాంబమూర్తి, నాగిరెడ్డి, బూర్గుల సతీష్, సోడె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతుల జాబితా ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 ః

మణుగూరు మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిన రైతుల పేర్లు పోస్టర్ల రూపంలో జనసమూహాల వద్ద ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి బాబు, బత్తుల శ్రీను, కొప్పుల వాసు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి...

- ఐకమత్యంగా ఉండి అభ్యర్థులను గెలిపించండి..
- కల్లూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో

రెవెన్యూ మంత్రి పొంగులేటి

సత్తుపల్లి( కల్లూరు) జూన్ 20 ప్రభాతవార్త :



ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకొనివెళ్లి ప్రచారం చేయాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కల్లూరు డి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా అందించారు. అనంతరం జరిగిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ జెడ్పిటిసి



సర్పంచల ఎన్నికల్లో వర్గ విభేదాలకు తావు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలన్నీ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా అన్ని అమలు చేసి తీరుతున్నామని, ఇంకా వాగ్దానాలు చేయని పనులు కూడా ప్రజలకు ఇందిరమ్మ పాలనలో చేసి తీరుతామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా ఇందిరమ్మ పారదర్శక పాలన అందిస్తున్నామని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు రానున్న ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. 10 ఏళ్ల నుంచి పేదవాడు సొంత ఇంటి కల కోసం ఎదురుచూస్తున్న రోజు నేడు ఇందిరమ్మ పాలన లో నెరవేరుతుందని రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు బాబు అన్నారు. జిల్లా మంత్రులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్లు భాగం నీరద చౌదరి దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరైన వారిలో ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

- ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్నా

ఎమ్మెల్యే పాయం

పినపాక ప్రభాతవార్త జూన్ 20:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేదింటికి అభివృద్ధి, సంక్షేమాలను చేరవేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. జానంపేట, భూపతిరావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఆయన శంఖుస్థాపన చేశారు. జానంపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని నాణ్యమైన,భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయని,స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే నూతన భవనాల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పంచాయతీరాజ్ డిఈ ని ఆదేశించారు. అనంతరం జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. లబ్దిదారులు ఇంటి నిర్మాణం నాణ్యతగా,త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, రెండో విడత కార్యక్రమంలో మిగిలిన అర్హులందరికి ఇల్లు అందిస్తామన్నారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దోచుకుతిన్న నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పేదలకు చేర్చడంలో కాంగ్రెస్ నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. జానంపేట గ్రామంలోని



కొత్తగుంపు, భూపతి రావు పేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. భూపతిరావు పేట గ్రామం లో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ జి గోపాలకృష్ణ, ఎంపీడీఓ సునీల్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,మాజీ ఎంపీపీ పూనెం ఉమా మహేశ్వరి, కాంగ్రెస్ యువజన నాయకులు కొర్స ఆనంద్,పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నూతన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం...

జానంపేట గ్రామంలోని కొత్తగుంపు, భూపతి రావు పేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. భూపతిరావు పేట గ్రామం లో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు.

## సమన్వయంతో పనిచేయండి

- లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టవద్దు
- పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష

కారేపల్లి జూన్ 20 ప్రభాతవార్త :

పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారులను ఇబ్బంది పెట్టవద్దని వారికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేసి వాటిని పరిష్కరించే విధంగా ఉండాలని ఎంపీడీవో జి సురేందర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు వెలుగు సీసీలతో సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో జి సురేందర్ ఏపీవో కోటేశ్వరరావు నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పనుల పురోగతి ఇతర అంశాలపై పంచాయతీల వారీగా కార్యదర్శులతో పనుల విషయాల్ని అడిగి తెలుసుకున్నారు. మండలంలో 473 ఇందిరా మహిళలకు సంబంధించి 258 ఇల్లు పనులు ప్రారంభమయ్యాయని వాటి విషయంలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. నిరుపేద లబ్ధిదారులు ఎవరైనా



ఉంటే వారికి డ్వాక్రా గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించేలా తీసుకున్న సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం ఎంపీడీవో మాట్లాడుతూ సింగరేణి మండలాలకి మంజూరైన ఐదు నర్సరీలలో మొక్కల పెంపకం సంబంధించి సోమవారం లోపు ప్రారంభమయ్యే చూడాలని అన్నారు. ఆయా పంచాయతీలలో లబ్ధిదారులు ఎవరికైనా డ్వాక్రా సంఘాల ద్వారా రుణ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఐకెపి సిబ్బందిని కోరారు.అదేవిధంగా కారేపల్లి ఉసిరికాయల పల్లి పంచాయతీలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక తుది దశకు చేరుకోనున్నదన్నారు .ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు సీసీలు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఇల్లందు అర్బన్, జూన్ 20, ప్రభాతవార్త:



పట్టణంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభ స్థలాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులకు, పార్టీ నేతలకు సూచించారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.ఎస్.పి చంద్రబాను, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, డి శివకుమార్, చిల్లా శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి ఎంకన్న, సైదా మియా తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ నాయకులు



తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త

ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టిను శుక్రవారం తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణుల మండల కమిటీ అధ్యక్షులు రుద్రాక్ష నరసింహాచారి ఆధ్వర్యంలో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటల వెంకటాచారి, రుద్రాక్ష బ్రహ్మం, తాటికొండ కృష్ణ, ఇందోజు రవి, మల్లెల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల గడువు పెంపు

మధిర జూన్ 20 ప్రభాతవార్త :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్న మూడవ దశ అడ్మిషన్ల ప్రక్రియ చివరి తేదీని ఈనెల 25 వరకు పొడిగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవీంద్రా రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు దోస్తు నందు రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని ఆయన కోరారు.

# పార్టీ పనిలో చురుకుదనం కోసమే శిక్షణా తరగతులు




**అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:**

పార్టీ పనిలో చురుకుదనం కోసమే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు కె పుల్లయ్య అన్నారు. పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో పార్టీ సభ్యులకు శుక్రవారం మండల స్థాయి శిక్షణ తరగతులను మండలంలోని వినాయకపురం లోగల ఉమా చంద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ ఏ్కదైనా ఆ వ్యక్తుల పనిలో నాణ్యత పెంపుదల కు దోహద పడుతుందని, అలాగే సీపీఐ(ఎం) నిర్వహించే రాజకీయ శిక్షణా తరగతులు తో పార్టీ నాయకుల, కార్యకర్తలకు, సాధారణ సభ్యులకు వారి పార్టీ పనిలో చురుకుదనం పెంచుతుందని అన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని పుల్లయ్య ఆవిష్కరించిన అనంతరం మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులను ప్రతీ సభ్యుడు సద్వినియోగం చేసుకోవాలని పార్టీ శ్రేణులకుజాయన పిలుపునిచ్చారు.

### బలవంతపు అశాస్త్రీయ అనుసరణ, ఆచరణలే మతోన్మాదం

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అర్జున్

ఒక వ్యక్తి లేదా సమూహం తమ మత విశ్వాసాలను అత్యంత తీవ్రంగా, సంకుచితంగా అనుసరించడం, ఆచరించడం, ఇతర మతాల పట్ల లేదా భిన్న అభిప్రాయాల పట్ల తీవ్ర అసహనం, ద్వేషం, హింసను ప్రేరేపించడం, ప్రదర్శించడం. తమ మతమే గొప్పదని, తమ నమ్మకాలు మాత్రమే సరైనవని, మిగిలినవన్నీ తప్పని బలంగా విశ్వసించడం తో పాటు, ఆ నమ్మకాలను ఇతరులపై బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడం మే మతోన్మాదం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. రెండు రోజులు పాటు నిర్వహించే మండల స్థాయి శిక్షణా తరగతుల్లో ఆయన మొదటి రోజు శుక్రవారం ˇమతం ఉన్మాదం్ధ అనే పాఠ్యాంశాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో బి చిరంజీవి, రేపాకుల శ్రీనివాస్, ముల్లగిరి గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరరావు, మడకం గోవిందు, కారం సూరిబాబు, తగరం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓకి అర్హుదెన గౌరవం

### - హెల్త్ కమీషనర్ చేతుల మీదుగా బెస్ట్ డాక్టర్ అవార్డు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఆర్ఎంవోగా పనిచేస్తున్న డాక్టర్ విజయకుమార్ కు అర్హుదెన గౌరవం దక్కింది. హెల్త్ కమిషనర్ జె అజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి సి హెచ్ ఎస్ రవిబాబు చేతుల మీదుగా శుక్రవారం బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్నారు. అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అందించిన విస్తృత సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డును ప్రధానం చేసింది. 2023 సెప్టెంబరులో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి డిప్యుటేషన్ మీద వచ్చిన డాక్టర్ విజయకుమార్ తన్కదెన ్కశెలిలో రోగులకు విస్తృతమైన వైద్య సేవలు అందించి ఎంతోమంది ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఇప్పటివరకు ఐదు గడ్డి మందు త్రాగిన కేసులు, క్రిటికల్ బ్రెయిన్ మలేరియాతో, రక్తకణాలు పడిపోయిన కేసులు, క్రిటికల్ కేసులు, పొడపాము, రక్తపింజెర కరిచిన కేసులు, ఉరిపోసుకున్న కేసులు, ఎలక్ట్రిక్ షాక్ కేసుల్లో తన్కదెన శైలిలో వైద్య సేవలు అందించి



జబ్బును పూర్తిగా తగ్గించి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రభుత్వాసుపత్రిలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీసీహెచ్ఎస్ రవిబాబు, ఆసుపత్రి స్టాఫ్ వీరంధరి చోరవతో రిస్క్ తీసుకుని ఈ ఘనత సాధించడం జరిగిందన్నారు.

# మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**ములకలపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. మండల పరిధిలోని రామానుజపురంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడు బత్తుల చెన్నకేశవులు, పుష్పలతలకు మంజూరైన ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాతురు, అన్నారం, చింతలపాడు గ్రామాల్లో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్బాబు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నిలబెట్టుకున్న అన్ని పథకాలు మంజూరుచేస్తామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



చేస్తామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా రూ. 28కోట్లతో బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసినట్లు పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనల్ సెక్రటరీ నాగసీతారాములు, తహశీల్దార్ గన్యా, హౌసింగ్ డీఈఈ సుబ్రమణ్యం, ఏఈ శ్రీధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల మధ్య ఘర్షణలను సృష్టిస్తున్న సివిల్ అధికారులు

### - నిరసన తెలిపిన కాంట్రాక్టు కార్మికులు

**రుద్రంపూర్, జూన్ 20 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు ఇల్లందు బంగ్లోస్ వద్ద జరుగుతున్న ఆందోళన, నిరసనలకు సింగరేణి సివిల్ అధికారులే బాధ్యులని, అత్యంత బాధ్యతారాహిత్యంగా తప్పుడు పద్ధతిలో టెండర్లను పిలవడం వల్ల రైటర్ బస్తి, బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులు మధ్య ఘర్షణలను సృష్టించడానికి సివిల్ ఆధికారులు ప్రయత్నించడం సరికాదని, తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు హెచ్చరించారు. శుక్రవారం నాడు బంగ్లో స్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు వేరే ప్రాంతాల నుంచి వస్తున్న పోటీ కార్మికులను అడ్డుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ... తమ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు రిప్రజెంటేషన్ చేసినప్పటికీ పట్టించుకోకుండా తప్పుడు పద్ధతిలో వాహనాలలో పోటీ కాంట్రాక్ట్ కార్మికులను దొంగతనంగా తీసుకురావడం సరికాదని అన్నారు. తప్పుడు నిర్ణయాలను తీసుకొని వాటిని సరి చేయకుండా వారి నిర్ణయాలను సమర్థించుకుంటూ కాంట్రాక్ట్ కార్మికుల మధ్య ఘర్షణ సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని కోరారు. గత వారం రోజుల నుండి కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ సివిల్ అధికారులు నిర్లక్ష్యం వివరించడం సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా తప్పుడు పద్ధతిలో పిలిచిన టెండర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లందు బంగ్లో స్ వద్ద జరిగే కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన పోరాటాలకు సివిల్ ఆధికారులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి రంజిత్, కృష్ణమూర్తి, రాజు, శంకర్, నాగమ్మ, సురేష్, ఆదిలక్ష్మి, సుశీల, విజయ్ సుజాత, మాధవి, కళ్యాణ్, లక్పతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యున్ని కలిసిన రామన్నగూడెం వాసులు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:**



మండలంలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ లో ఉన్న సమస్యలు పై శుక్రవారం హైదరాబాద్లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతూ హుస్సేన్ నాయక్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు గ్రామ సమస్యలను ఆయనకు గ్రామస్థులు వివరించారు. రామన్న గూడెం గ్రామ సర్వే నెంబర్ 30,36,39 లలో ఉన్న జిల్లా కలేక్టర్ ఆర్డర్స్, గౌరవనీయ్కులెన హై కోర్టు ఆర్డర్స్ ప్రకారం వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి భూములను అప్పగించాలని, ఇందిరమ్మ ఇల్లు కూడా గిరిజనులకు మంజూరు చేయకుండా గిరిజనేతరులకు మాత్రమే మంజూరు చేయటం జరిగింది కావున పేదలకు ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ మీ సమస్య నా దుష్టికి రావటం జరిగింది. మీ సమస్య ను పరిష్కారం చేసి గిరిజనులకు న్యాయం జరిగే విధంగా చేస్తున్నాను అని తెలిపారు. ఆయనను కలిసిన వారి లో దిశా ఫౌండేషన్ సేవ సొసైటీ అధ్యక్షులు సాగర్, వైస్ చెర్మన్ బానోతూ నందు నాయక్, రామన్న గూడెం గ్రామస్తులు మడకం నాగేశ్వరరావు, మడకం కన్నారావు, కోర్స శ్రీను, కోర్స నాగరాజు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**దమ్మపేట రూరల్ జూన్ 20 ప్రభాతవార్త :**



జాతీయ రోడ్డుకు ఇరువైపులా దుకాణదారులు ఆక్రమణలను వెంటనే తొలగించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వారావుపేట సీఐ దుకాణ దారులకు తెలిపారు. అలాగే జూన్ 26వ తేదీ యాంటీ డ్రగ్ డే సందర్భంగా వారం రోజులు పాటు మాదక ద్రవ్యాల నివారణ కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తు, నిషేధిత మాదకద్రవ్యాల వాడకాల నియంత్రణ గురించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టంపై శుక్రవారం మండలంలోని రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు జరిగాయి. మండల పరిధిలోని ఊ ట్ల ఎ˘ ల్లి , బచ్చువారిగూడెం గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు రైతుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు గాను ప్రభుత్వం ఈ సదస్సులు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ ప్రవీణ్కుమార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కురుక్షేత్రంలో కాంగ్రెస్ సత్తా చాటాలి




## - కలిసివున్న కాంగ్రెస్ కార్యకర్తల్లో విషం కలిపేందుకు బీఆర్ఎస్ కుట్ర

## - రాబోయే మూడున్నర ఏళ్ళలో 20 లక్షల గృహాల మంజూరుకు ప్రణాళిక

## - రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త**

రాబోయే స్థానిక సంస్థల కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సత్తా చాటాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జీఎస్ఆర్ గార్డెన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పొంగులేటి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. సాధారణంగా కాంగ్రెస్ పార్టీలో రెండు గ్రూప్‌లు ఉంటాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కో వర్గం, సర్పంచ్, ఎంపిటిసి, వార్డు కౌన్సిలర్లను ఎన్నుకుని కలిసి మెలిసి పనిచేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం గ్రామంలో కాంగ్రెస్‌తో విబేధాలను ఆసరా చేసుకుని, వారు పోటీచేయకుండా బిందెడు నీళ్ళలో ఓ చుక్క విషం కలిపిన చందాన కాంగ్రెస్‌లోని సీటు రాలేదని వారికి మద్దతు పలికి కాంగ్రెస్ అభ్యర్థిని బరిలో నిలిపే కుటిల యత్రాలకు కుట్ర చేస్తుందని ధ్వజమెత్తారు. అయితే నాయకులు పదవుల కోసం ఆశ పడటంలో తప్పులేదని వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లాలోని ముగ్గురు మంత్రులు కలిసి పనిచేసి, కాంగ్రెస్ నాయకుల ఆశలకు అనుగుణంగా పనిచేస్తామని గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏ విధంగానైతే నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేయగా వాటి విలువ రూ. 177 కోట్లు అని, రాబోయే మూడున్నర సంవత్సరాల్లో 20 లక్షల గృహాలు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, తెలంగాణలో పక్కా ఇల్లు లేని లబ్దిదారుడు భవిష్యత్తులో ఉండరని అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి..

## - డాక్టర్ మట్టా దయానంద్..




రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యతలు నాయకులు, కార్యకర్తలదేనని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 140 గ్రామ పంచాయితీలు సర్పంచ్‌లు, 140 ఉప సర్పంచ్ పదవులకు, 2 మున్సిపల్ కార్పోరేషన్లు, ఎంపిటిసి, జెట్పిటిసిలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక స్థానిక నాయకత్వానిదేనని, నాయకులు కష్టపడి పనిచేస్తేనే పదవులు దక్కుతాయని, నియోజకవర్గంలో త్వరలో మరిన్ని గృహాలు పొంగులేటి సహకారంతో మంజూరు కానున్నాయని, ఎవరూ ఇల్లు రాలేదని బాధపడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, దగ్గుల రఘుపతిరెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, జక్కంపూడి కిషోర్, కాపా రామారావు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, పొట్టేటి సంధ్యారాణి, ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. అనంతరం పొంగులేటిని తుమ్మలపల్లి రమేష్ సన్మానించారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు తగిన పదవులు ఇస్తుంది

## - ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

**వైరా, జూన్ 20, ప్రభాతవార్త:**



వైరాలో తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నూతి సత్యనారాయణకు గౌడ సంఘం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌వీఎస్ గార్డెన్‌లో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క




నాయకత్వంలో పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణను నియమించడం అభినందనీయమని అన్నారు. భట్టివిక్రమార్క పాదయాత్రలో నూతి సత్యనారాయణ ప్రముఖ పాత్ర వహించి పాదయాత్రను విజయవంతం చేశారని సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర హస్తకళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మున్సిపాల్ కార్పోరేషన్ డవలప్‌మెంట్ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మహమ్మద్ జావేద్, మాజీ మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, దొడ్డా పుల్లయ్య, పిసిసి మెంబర్ కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, మచ్చా బుజ్జి, మట్టూరి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, ఏన్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, దార్న రాజశేఖర్, కోసూరి శ్రీను, దర్శ చెన్నారావు, మరికంటి దేడికుమారి, జిల్లా కిసాన్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

## - ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల

**కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :**



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను వారి తల్లిదండ్రు లు చేర్పించి వారికి ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల కోరారు. ఈ మేరకు శుక్రవారం కామేపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో హెచ్ ఎం శైల ఆధ్వర్యంలో ముమ్మ రంగా ప్రచారం నిర్వహించారు. పాఠశాలలో 6వ,తరగతి నుం డి 10వ,తరగతి వరకు అడ్మిష న్ల ప్రక్రియ కొనసాగుతుందన్నా రు.బడి ఈడు కలిగిన విద్యా ర్థులందరినీ విధిగా పాఠశాల లో చేర్పించాలని కోరారు.పాఠ శాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లాస్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయు లతో విద్యా బోధన,నాణ్యమై న విద్యను అందించడంతో ఫలితాల సాధనలో పాఠశాల విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను, నాణ్యమైన విద్యను,రుచికరమైన మధ్యా హ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం పొందాల ని కోరారు.ఈ మేరకు పాఠశాల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బడిబాట కార్యక్ర మాన్ని కూడా విజయవం తంగా నిర్వహించినట్లు హెచ్ఎం శైల వెల్లడించారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపు స్తకాలు,యూనిఫామ్ అందజే యడం జరిగిందన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లాడలో మిర్చి మార్కెట్ ఏర్పాటు చేయాలి

## మాదినేని

**తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త :**



తల్లాడలో మిర్చి మార్కెట్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లాడ మండల పరిసర ప్రాంతాల్లో మిర్చి పండించిన రైతులు మిర్చి ధర తక్కువగా ఉండటంతో తల్లాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న శీతంగుల గిడ్డంగులలో నిల్వ చేసుకున్నారని, పంటల సాగుకు పెట్టుబడి అవసరాల కోసం అమ్ముకోవడానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైరా మార్కెట్ వద్ద కొనుగోళ్ళు ఏర్పాటు చేయడం వలన ఇక్కడి నుండి మిరప బస్తాలను తీసుకెళ్ళాలంటే ఖర్చుతో కూడుకున్నదని, సరైన ధర వచ్చిన రోజు అమ్ముకోవడానికి రైతులకు సౌకర్యంగా లేదని, తల్లాడ పత్తి మార్కెట్ తరహాలోనే సబ్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, మన్నేపల్లి భాస్కరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, సైదులు, షేక్ నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## మంత్రి పొంగులేటి

**తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త :**



అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి తల్లాడ నుండి వయా నారాయణపురం, రెడ్డిగూడెం వరకు రూ. 5.5 కోట్ల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, పేదలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చిత్తశుద్ధితో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఆర్అండ్‌బి ఎఈ యాకుబ్, ఈఈ తానేశ్వర్, కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్, పెనుబల్లి డిఈ ఎండి. ఖలీల్ అహ్మద్, సీఐ సాగర్, తహశీల్దార్. వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఎస్సై ఎన్. వెంకటకృష్ణ, తల్లాడ ఈఓ ఎన్‌విఎంయూ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న పెన్షనర్ల నిరసన జయప్రదం చేయండి...



**సత్తుపల్లి జూన్ 20 (ప్రభాతవార్త) :**
పెన్షనర్లను విభజించి పాలించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. శుక్రవారం సత్తుపల్లి లోని ఆ సంఘం కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశపెట్టిందని అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. పెన్షనర్లను కొత్త పాతలుగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని, దీన్ని నిరసిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయాలని సమావేశం లో పసల్గొన్న నాయకులు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, కమలకుమారి, అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి, ఏయస్.ప్రకాశరావు, బోడేపూడి బాబు, దాసు, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో విద్యార్థులకు యోగా పట్ల అవగాహన...



**సత్తుపల్లి జూన్ 20 (ప్రభాతవార్త) :**
ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గత 25 సంవత్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగ ఆసనాలు , నమస్కారాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. బెంగళూరులో యోగా శిక్షణ పూర్తి చేసి హైదరాబాదులో వైద్యురాలిగా పనిచేస్తున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థిని డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ... ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు, దానికి వయసుతో సంబంధం లేదు, మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. అనంతరం రాజరత్నాచారి, భవానీ లను విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, శాలువాతో సత్కరించారు.

# దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు



**పెనుబల్లి, జూన్ 20, (ప్రభాతవార్త):**
జూలై 09 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు సిఐటియు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాల రాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికో ద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలిపారు. మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. కావున కార్మికుల ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 09 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వివిధ యూనియన్ బాధ్యులు గుడిమెట్ల బాబు, మిద్దె స్వామి, అన్నపరెడ్డి లక్ష్మయ్య, జి. వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు, బుడ్డియ్య, దొంతు మాధవ, చందు, కడియం రాజు, ధనలక్ష్మి, కృష్ణ, కాకా సుజాత, రాజకుమారి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉండి ఇబ్బంది పడుతున్న రైతులు...

## - రికార్డులోకి ఎక్కించమని మూడు గ్రామాల రైతులు వేడుకోలు



**సత్తుపల్లి జూన్ 20 (ప్రభాతవార్త) :**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమయములో ధరణి పోర్టల్ ప్రభావం వల్ల జరిగిన తప్పిదాల వల్ల దాదాపు 50 సంవత్సరాల నుంచి పట్టా భూములు చేసుకుంటున్నా మూడు గ్రామాల రైతులకు చెందిన భూములు (పి ఓ టి) ప్రొబిషన్ యాక్ట్ లో పెట్టడం వల్ల గత రెండేళ్ల నుంచి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి మండలం తాళ్లమడ, బేతుపల్లి, నారాయణపురం, గ్రామాలకు చెందిన రైతులు 1977 సంవత్సరం నుంచి సర్వే నంబర్లు 878938/1 మధ్యలో గల భూముల్లో సాగు చేసుకుంటూ వివిధ రకాల పంటలుపండిస్తున్నారు. ఇట్టి సర్వే నెంబర్లలో వాస్తవంగా ప్రదేశంలో రెండువేల ఎకరాలు పట్టా భూమి ఉన్నప్పటికీ, గత రెండేళ్ల క్రితం ఈ సర్వే నెంబర్లలో ఉన్న భూమి కంటే ఎక్కువ 2500 ఎకరాలకు పైగా భూపట్టాలు ఇవ్వటంతో, ఇటీవల ఇక్కడ చేసి బదిలీ అయిన జిల్లా కలెక్టర్ పి గౌతమ్ కుమార్ ఇట్టి సర్వే నెంబర్లు భూమి ఉన్న దాని కంటే ఎక్కువ ఉండటం వల్ల ఇట్టి సర్వే నెంబర్లను ప్రొబిషన్ పిఓటి యాక్ట్ కింద బ్లాక్ చేయడం వల్ల ఈ భూములు రైతులు అమ్మకాలు కొనుగోలు చేయటానికి వీలు లేకుండా పోయింది. గత రెండేళ్ల నుంచి ఈ మూడు గ్రామాలకు చెందిన రైతులు తమ భూములు క్రయవిక్రయాలు చేసుకోవటానికి వీలు లేక బ్యాంకుల్లో రుణాలు పొందటానికి వీలుపడక భూమి నుండి కూడా నానా అవస్థలు పడవలసి వస్తుందని గురువారం తాళ్లమడ వచ్చిన ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ దృష్టికి గ్రామ రైతు నున్న సత్యనారాయణ తీసుకెళ్లడం జరిగింది. రైతులు పడుతున్న ఇబ్బందులను విన్న అదనపు కలెక్టర్ శ్రీజ సానుకూలంగా స్పందించి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తానని రైతు సత్యనారాయణకు ఆమె హామీ ఇచ్చారు. పై మూడు గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది రైతులు భూమి ఉండి కూడా రికార్డుల్లో ఎక్కించుకోలేని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారని తాసిల్దారు పున్నం సత్యనారాయణ దృష్టికి ప్రభాతవార్త గురువారం తీసుకెళ్లగా పై సర్వే నెంబర్లలో ఉన్న భూములను ఇటీవల ఎంజాయ్మెంట్ సర్వే చేయడం జరిగిందని సర్వేర్ల ట్రైనింగ్ లో ఉండటం వల్ల జాప్యం జరిగిందని వారు వచ్చిన అనంతరం వారికి న్యాయం చేస్తామని తహసిల్దార్ చెప్పారు.




# ఆరో వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ...

## - డ్రైనేజీ పరిశీలించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి జూన్ 20 (ప్రభాతవార్త) :**
సత్తుపల్లి పట్టణంలోని ఆరో వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో వీధిలో ఉన్న ప్రజలు వాడుకున్న నీరు వర్షపు నీరు నిలువ ఉండటంతో అస్తవ్యస్తంగా ఉందని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుధీర రాణిల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య నెలకొని ఉన్న దృష్టియా మురుగుకాల్వలు సరిగా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాల సమయంలో వరదనీరు రోడ్లపై పారుతూ తీవ్ర అపరిశుభ్రత నెలకొని ఉండేదని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతుండేవారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయనున్నామని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు వల్లగుండ్ల నరసింహారావు ఎండి కమల పాషా తోట గణేష్, పార్టీ నాయకులు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# బండి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**సత్తుపల్లి జూన్ 20 (ప్రభాతవార్త) :**
మండల పరిధిలోని గౌరి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి మనవడు బండి చెన్నకేశవరెడ్డి స్వరూప కుమారుడు బండి మార్థవ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుమారుడు మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపి బండి చెన్నకేశవరెడ్డి కుటుంబీకులను వారు పరామర్శించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి గణేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు ఎండి కమల్ పాషా మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, పలువురు పార్టీ ప్రముఖులు ఉన్నారు.

# కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**- అనుమతి లేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలి**

**- పి.డి.ఎస్. యు నేతల డిమాండ్**



**నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:**

కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని పి.డి.ఎస్. యు జిల్లా నాయకులు యశ్వంత్, ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి ఎంఈఓ బి. చలపతిరావుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్. యు జిల్లా నాయకులు యశ్వంత్, ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి కి అనుగుణంగా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా బుక్స్ యూనిఫార్మ్స్ వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించని పక్షంలో పి.డి.ఎస్. యు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు శ్రీను, సుశాంత్, పృథ్వి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక..

**- అంగరంగ వైభవంగా జానపద గేయాల మధ్యన.. సన్మానాలు, సత్కారాలు**

**- అతిథులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ**

**- జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని కొనియాడిన ఎస్సై కూచిపూడి జగదీష్**



**- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేయాల్సిన బాధ్యత ఉందన్న ఎంపీడీవో సిలార్ సాహెబ్**

**- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడమే జర్నలిజం: ఏవో సీతారామరెడ్డి**



**తిరుమలాయపాలెం, జూన్ 20 (ప్రభాతవార్త):**

అట్టహాసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విశిష్ట అతిథులు, జానపద గేయాల మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమలాయపాలెం మండలం కేశవపురం క్రాస్ రోడ్ లోని అనూష గార్డెన్స్ లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ వేదిక మండల ప్రెస్ క్లబ్ ప్రధాన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విది నిర్వహణలో అమరులైన జర్నలిస్టులు కాంతారావు, దొనేపల్లి వెంకన్నకు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను సాధారంగా వేదికపై ఆహ్వానించారు.. విశిష్ట అతిథుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టు లు పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని ఆయన కొనియాడారు. మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి మాట్లాడుతూ..జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా, జర్నలిస్టులందరు ఒక సమూహంగా ఏర్పడటం ఎంతో సంతోషదాయకమన్నారు. అనంతరం ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు. నూతన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి ఒక్క జర్నలిస్టు ఐకమత్యంగా ఉండాలని ఉద్దేశంతోనే ప్రెస్ క్లబ్ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే తిరుమలయపాలెం మండల వర్కింగ్ పత్రిక విలేకరులకు నివేశన స్థలాలు ఇవ్వాలని అంతే కాకుండా ప్రతినిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పత్రిక మిత్రులు వారికి సొంత కార్యాలయ భవనంకూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ విషయాన్ని స్థానిక రాజకీయ నాయకులుకూడా మాతోపాటు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. అలాగే ప్రెస్ క్లబ్ కమిటీకి పరిచయ వేదికకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం చేసిన బి.ఆర్.ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కి, ఫంక్షన్ హాల్ సహాయం అందించిన మధుసూదన్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిచయ వేదికకు వచ్చిన అతిథులకు దగ్గరుండి వంటలు వండించిన బిఆర్ఎస్ మండల నాయకులు ఆర్మీ రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, తెలుగుదేశం జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఎండి సయ్యద్ ఇమామ్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మార్కెట్ కమిటీ సభ్యులు జడల నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆలస్య నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి కాటన్ మిల్ మేనేజర్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.4వేలు విలువ గల నోట్ బుక్స్, పలకలు విద్యార్థులకు వితరణ



**నేలకొండపల్లి జూన్ 20 ప్రభాతవార్త :**

బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామం కు చెందిన స్వర్గీయ చల్లగుండ్ల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు చల్లగుండ్ల వెంకటరామయ్య శుక్రవారం సుమారు రూ. 4వేలు విలువ గల నోట్ పుస్తకాలు, పలకలు, కంపాక్స్ బాక్సులు వితరణగా విద్యార్థులకు అందజేశారు. అలాగే, గ్రామం లోని హెల్త్ కమ్యూనిటీ సెంటర్ కు సీలింగ్ ఫ్యాన్ ను ఆయన వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోదులబండ ప్రభుత్వ పాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేంద్ర, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు వై. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**నేలకొండపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**



గువ్వలగూడెం గ్రామం నందు శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సెంట్రల్ వారి అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంను హైదరాబాద్ కు చెందిన ఎంఎన్ జె క్యాన్సర్ ఇన్సిట్యూట్ , మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ ,కంటి పరీక్ష లు, రక్తపరీక్ష లను వైద్యులు నిర్వహించారు. అలాగే రోగులకు కంటి పరీక్షలు చేసారు. రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిభిరంలో దాదాపు 300 మందికి వైద్యులు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి ఎంఎన్ జే క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్, శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం, తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ వారు తమ సాంకేతిక సహకారాన్ని అందించారు. ఈ శిభిరానికి ముఖ్య అతిథులుగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బట్టినేని స్వాతి ప్రకాష్ దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రోటరీ రీజినల్ చైర్మన్ కందుల కొండల్ రావు, రోటరీ సభ్యులు డా. టి.సాయి భార్గవ్, కార్యదర్శి మన్నె ప్రవీణ్, మాజీ అధ్యక్షుడు డా. సునీల్ కిలారి, పెరసాని శ్రీనివాస్ రావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ డా. రాజ్ కుమార్, మల్లెంపల్లి హనుమంతరావు, తాళ్ళూరి ఉపేందర్ , చాగంటి వెంకటేశ్వరరావు, పోటు ప్రసాద్, కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్

**నేలకొండపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల సూచనల మేరకు రాజేశ్వరపురం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అర్హులైన లబ్ధిదారులకు శుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక ఎంపీడీవో ఎం. యర్రయ్య తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందించామని ఆయన చెప్పారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన వారి కేటాయింపు చేశామని ఆయన చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, పుల్లయ్య, వెంకటేష్, నిర్మలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కుంగిన ఐటిడిఎ వంతెన


## ఆవిరైన ముత్యాలంపాడు ఆశ

**నాసిరకం నిర్మాణంతో నయవంచన**

**రహస్యంగా మరమ్మతులు**

**రూ.కోట్ల ప్రజాధనం వృధా**







**ముల్కలపల్లి/ప్రభాతవార్త**

ముల్కలపల్లి మండలంలో ఐటిడిఎ నిర్వాకం బయటపడింది. ఒకటికాదు రెండు కాదు ఏకంగా రూ.5.25 కోట్లతో మూడేళ్లక్రితం నిర్మించిన హైలెవెల్ బ్రిడ్జి మేడిగడ్డని గుర్తుచేస్తూ పై శ్లాబు మధ్యభాగంలో కూలడానికి సిద్ధంగా ఉండటంతో దీనిపై ఆధారపడ్డ గిరిజనులు హడలిపోతున్నారు. నాలుగైదు గిరిజన గ్రామాల ప్రజ అవసరాలు తీర్చడానికి ఎస్ఎస్ఎఫ్ నిధులతో వంతెన నిర్మాణానికి గడచిన బిఆర్ఎస్ హయాంలో బాటలు వడ్డాయి. ముత్యాలంపాడు, జిన్నెలగూడెం, రాచన్నగూడెం, పాతజిన్నెలగూడెం, మోటుగూడెం గ్రామాల వారు నాగరిక ప్రపంచంలోకి రావడానికి దీన్ని ఉద్దేశించారు. ఇది లేనంతదాకా నరకాన్ని చవిచూశారు. ప్రత్యేకించి వర్షాకాలమైతే బాధలు చెప్పనలవి కావు. ఏ చిన్న సుస్తీ చేసినా ఆదుకునే దిక్కులేదు. రవాణా ప్రయాణ మార్గాలు మృగ్యం. ఇందుకోసమే ఇక్కడ రూ.5కోట్లకు పైగా నిధులు వెచ్చించి హైలెవెల్ వంతెన నిర్మాణానికి మంజూరు ఇస్తే..తీరా ఇదివ్వుడు నాణ్యతా లోపంతో కుంగడానికి సిద్ధంగా ఉన్నదని తెలియడంతో గిరిజనులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణాలోపమే ఈ అనర్థానికి కారణమని తెలిపోతున్నది. పనిలో ఏమాత్రం నాణ్యత లేదు. పిల్లర్‌వద్ద బీటలు తేలాయి. కంగారు వద్ద ఐటిడిఎ యంత్రాంగం హుటాహుటిన నష్టనివారణా చర్యలకు పూనుకున్నది. కాంట్రాక్టర్‌ని తిరిగి రంగంలోకి దింపి తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నట్లు నమ్మించి మళ్ళీ గిరిజన సమాజాన్ని దగాచేసేందుకు నానా తంటాలు పడుతున్నది. అంతేకాదు ఇంజనీర్లు తరచూ ఓ తారక మంత్రాన్ని వల్లిస్తుంటారు. కాంట్రాక్టర్‌కి మైంటెనెన్స్ పీరియడ్ ఉంటుందని, అందువల్ల ఆందోళన పడాల్సిన అవసరం లేదని చిలకపలుకులు పలుకుతుంటారు. నిజమే కొన్నేళ్ళపాటు ఆయా ప్రజాహిత పనుల నిర్వహణా బాధ్యత కాంట్రాక్టర్‌దే కావచ్చు. అంత మాత్రాన చేసిన పనులు ఎంత అధ్వాన్నంగా ఉన్నా ఫర్వాలేదా. కాంక్రీట్ వర్కులు నిలువునా కూలిపోతాయా. ఏంటో వీళ్ళ భాష అర్థంకాదు. పైగా ఓ కిందిస్థాయి ఉద్యోగి చెప్పేమాటలు వింటే బాధ అనిపిస్తుంది. ఆ బిఆర్ఎస్ ప్రభుత్వంలో వర్కుల మంజూరీకి చాలా ఖర్చయిందని, 15శాతానికి పైగా కమీషన్లిచ్చి వీటిని కాంట్రాక్టర్ల కొనుగోలు చేశారని, అందువల్ల నాణ్యత ఇంతకన్నా మెరుగ్గా ఎందుకుంటుందని వ్యంగ్యంగా మాట్లాడటం నిజంగా బాధ్యతా రాహిత్యం. తక్షణం ఈ హైలెవెల్ బ్రిడ్జి నాసిరకంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. కూలిన దాన్ని మరమ్మతు చేస్తే మళ్ళీ కూలదనే గ్యారంటీ ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**అది కుంగడం కాదు : ఐటిడిఎ డిఈఈ బాపనయ్య**

దీనిపై అశ్వారావుపేట ఐటిడిఎ డిఈఈ బాపనయ్య వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా అది కుంగడం కాదని, సెంట్రింగ్ సమయంలో వెల్డింగ్ వదిలేసినందున కాంక్రీట్ బయటకు ఉబికినట్లు కనిపిస్తుందని, దాన్ని సరిచేస్తున్నామని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజల దీవెనలు ఎల్లప్పుడు ఉండాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**3 కోట్లు 25 లక్షలు వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు శ్రీకారం**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 20(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు. అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారె ఆదినారాయణ. అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు అభివృద్ధి వనులు ప్రారంభ శంకుస్థాపనల కార్యక్రమాలకు శుక్రవారం విచ్చేశారు. ప్రజా ప్రతినిధులకు మేళవాయిద్యాల ధ్వనులతో స్వాగతించి. పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్యకర్తలు. అభిమానులు. ప్రజలు ఆహ్వానం పలికారు. మర్రిగూడెం గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలైన అట్ల లక్ష్మి గృహ నిర్మాణ పనులు ప్రారంభంకు పూజారులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం పెంట్లం గ్రామపంచాయతీ కంపగూడెం గ్రామ శివారులో కోటిరెడ్డి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు 3 కోట్లు 25 లక్షలు వ్యయంతో నిర్మింపదలచిన ప్రభుత్వం వనుల ప్రారంభంకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజల కోసం ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు అభివృద్ధి పనులు పై సమావేశం నిర్వహించారు.సమావేశంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామస్తులు ఇరవై ఐదు సంవత్సరాలు పైబడి.పడుతున్న వాగుపై రహదారి అవస్థల పరిష్కారం మేరకు ప్రజల దీవెనలతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం.హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు శ్రీకారం చేసిందని పేర్కొన్నారు.నిరు పేదలకు ఉచిత విద్యుత్, ఐదు వందలు రూపాయాలకు గ్యాస్ సిలిండర్, మహిళలుకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలు ఆరోగ్యంకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతన్నల పండించిన సన్న వడ్లుపంటకు మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్లు ఇచ్చిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని హితవు పలికారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏ ఎన్నికలు వచ్చినా !. దీవెనలు ఇలానే ఉండాలని ప్రజలను కోరారు.పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డిఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ళు,మహిళలకు ఉచిత బస్సు వసతి, ఉచిత కరెంటు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణఅశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్ష మేరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం నెరవేరబోతుందన్నారు. బ్రిడ్జి పనుల ప్రారంభ శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబువిజయబాబు మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆదినారాయణ చొరవతో...మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో... 3 కోట్లు 25 లక్షలు వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం సహకారమైతోందన్నారు.గిరిజనులు అందించిన పోడు భూములు హక్కు పత్రాలు అభ్యర్థపెంట్లం గ్రామపంచాయతీ కంపగూడెం,నామవరం గ్రామాలకు చెందిన సుమారు 71 మంది గిరిజనులు.గడిచిన 20 సంవత్సరాల నుండి చంద్రుగొండ రేంజ్,అన్నపురెడ్డిపల్లి సెక్షన్, రాజాపురం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నెంబర్ 148 లో పోడు భూమి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని.

గత ప్రభుత్వంలో అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు మంజూరు కాలేదన్నారు. అటవీశాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారుల సహాయంతో మొక్కలు నాటారని. గిరిజనులు వెల్లడించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు ఉక్కు పత్రాలు మంజూరు చేయగలరని. మంత్రివర్యులకు సాధికారికంగా విన్నవించుకున్నారు.

మండలంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సీఆర్టీలు బదిలీ

**-బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి లాటరీ ద్వారా విద్యార్థిని విద్యార్థులను ఎంపిక**
**-ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న సీఆర్టీలు ఐదు సంవత్సరాలు పైబడి ఒకే దగ్గర పని చేయుచున్న వారిని కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని, అలాగే బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి లాటరీ ద్వారా విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్ళినందున ఆయన ఆదేశాల మేరకు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేయుచున్న 64 మంది సీ ఆర్ టి టీచర్లను అన్ని సబ్జెక్టుల వారిగా ఒకే దగ్గర ఐదు సంవత్సరాల పైబడి పని చేసిన వారిని కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ టీచర్ల యూనియన్ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా సీనియార్టీ ప్రకారము వారు కోరుకున్న చోట బదిలీ చేయడం జరిగిందని అన్నారు.అనంతరం బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి జిల్లాలోని గిరిజన బాల,బాలికలు, 03,05,08 తరగతులకు కలిపి 199 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని అన్నారు. మూడవ తరగతిలో 29 సీట్లకుగాను లంబాడా తెగకు చెందిన బాలికలకు 06ని, జనరల్ లో బాలికలు మరియు బాలురు12 మందిని, కోయ తెగకు చెందిన బాలికలకు ఒక్కరిని, జనరల్ లో బాలికలు మరియు బాలురకు 02 మందిని, పి వి టి జి తెగకు చెందిన బాలికలకు ఒకటి, జనరల్ లో ఇద్దరినీ, ఇతరులకు జనరల్ లో 02, బాలికలకు ఒకటి, ఎరుకల కులంలో జనరల్ లో ఒకటి, గొండ్, నాయక పోడ్ తెగలకు జనరల్ లో ఒకటి, ఇతరులలో జనరల్ బాలురు బాలికలకు రెండు, బాలికలకు ఒకటి, ఐదవ తరగతిలో14 సీట్ల గాను లంబాడా తెగకు చెందిన బాలికలకు మూడు, జనరల్ లో బాలురు మరియు బాలికలు ఆరు, కోయ తెగకు చెందిన జనరల్ లో బాలికలు మరియు బాలురు 01, పివిటిజి తెగకు జనరల్ బాలికలు మరియు బాలురకు ఒకటి, ఇతరులకు జనరల్ లో బాలికలు మరియు బాలురు ఒకటి, ఎరుకల కులమునకు చెందిన బాలురు మరియు బాలికలకు జనరల్ లో ఒకటి, గోండు నాయక్ పోడ్ తెగకు చెందిన బాలురు మరియు బాలికలకు జనరల్ లో ఒకటి, 8వ తరగతిలో 14 సీట్లకు గాను లంబాడాకు చెందిన బాలికలు 03, జనరల్ లో బాలికలు మరియు బాలురు 06, కోయ తెగకు చెందిన జనరల్ లో బాలికలు మరియు బాలురు ఒకటి, పివిటిజి తెగకు చెందిన జనరల్ లో బాలురు మరియు బాలికలకు ఒకటి, ఎరుకల కులం నకు చెందిన బాలురు బాలికలకు జనరల్ లో ఒకటి, గొండ్ నాయక్ పోడ్ తెగకు జనరల్ లో బాలురు బాలికలకు ఒకటి, ఇతరులకు జనరల్ లో ఒకటి, సీట్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని,03,05,08 కేటగిరీలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసామని ఆమె అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించబడతాయని ఆమె అన్నారు.పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆమె అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏ టి డి ఓ జహీరోద్దీన్,ఏవో నారాయణరెడ్డి, ఏసీఎంవో రాములు, హెచ్ డబ్ల్యు ఓ హనుమంతరావు,డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది రాంబాబు, రాజేందర్, నరసింహారావు, శ్రీనివాసరావు, ధనుష్ మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు అనేక వసతి సౌకర్యాలు కల్పించామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్ళినందున ఆయన ఆదేశాల మేరకు పిఎంఆర్సి సమావేశం మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి జిల్లాలోని గిరిజన బాల,బాలికలు, 03,05,08 తరగతులకు కలిపి 437 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని అన్నారు. మూడవ తరగతిలో 38 సీట్లకుగాను లంబాడా తెగకు చెందిన బాలికలకు నలుగురిని, జనరల్ లో బాలికలు మరియు బాలురు ఏడుగురిని, కోయ తెగకు చెందిన బాలికలకు ఎనిమిది మందిని, జనరల్ లో బాలికలు మరియు బాలురకు 15 మందిని, పి వి టి జి తెగకు చెందిన బాలికలకు ఒకటి, జనరల్ లో ఒకటి, ఇతరులకు ఒకటి జనరల్ లో ఒకటి, ఐదవ తరగతిలో 20 సీట్ల గాను లంబాడా తెగకు చెందిన బాలికలకు రెండు, జనరల్ లో బాలురు మరియు బాలికలు నాలుగు, కోయ తెగకు చెందిన బాలికలకు నాలుగు, జనరల్ లో బాలికలు మరియు బాలురు 08, పి వి టి జి తెగకు జనరల్ బాలికలు మరియు బాలురకు ఒకటి, ఇతరులకు జనరల్ లో బాలికలు మరియు బాలురు ఒకటి, 8వ తరగతిలో లంబాడాకు చెందిన బాలికలు రెండు, జనరల్ లో బాలికలు మరియు బాలురు నాలుగు, కోయ తెగకు చెందిన బాలికలు నాలుగు, జనరల్ లో బాలికలు మరియు బాలురు ఏడు, పి వి టి జి తెగకు చెందిన జనరల్ లో బాలురు మరియు బాలికలకు ఒకటి, ఇతరులకు జనరల్ లో నాలుగు సీట్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని,03,05,08 కేటగిరీలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసామని ఆమె అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించబడతాయని ఆమె అన్నారు.పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆమె అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఈఓ రమ, ఏసిఎంఓ రమేష్, జీసిడిఓ అలివేలు మంగతాయారు,డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది రంగయ్య, ప్రసాద్, శ్రీధర్, మణికుమార్, సురేష్, భద్రం మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంకు సందర్శకుల తాకిడి పెరగడం హర్షణీయం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు రాబోయే తరానికి తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను సందర్శకులు కుటుంబ సభ్యులు, పాఠశాలల బాల బాలికలు ఉపాధ్యాయులతో కలిసి మ్యూజియంలోని కళాఖండాలు తిలకించి గిరిజన వంటకాలను ఆస్వాదించడం హర్షణీయమని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం ట్రైబల్ మ్యూజియంను పక్క జిల్లాల నుండి సందర్శకులు కుటుంబ సభ్యులతో వచ్చే వారి పిల్లల యొక్క పుట్టినరోజు వేడుకలు పాఠశాలల విద్యార్థులు విహారయాత్రలో భాగంగా ట్రైబల్ మ్యూజియం దర్శించుకున్నారని మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మాధవి ద్వారా ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా మినిమం చార్జీతో మ్యూజియం సందర్శనకు అనుమతి ఇచ్చినందున శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ లోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు 150 మంది వర్షశాల వెళ్లి సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని అనంతరం ట్రైబల్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకించి పులకించిపోయారని అన్నారు. ప్రతిరోజు మ్యూజియం ప్రాంగణంలో పుట్టినరోజుకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని, యువతీ యువకులు మరియు పెద్దలతో మొదలుకొని అందరూ మ్యూజియం ప్రాంగణంలోని పాత ఇండ్లు, సెల్ఫీ పాయింటు, ప్రాంగణం ముందు ప్రతి ఒక్కరూ సెల్ఫీ ఫోటోలు తీసుకొని ఆనందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మాధవి, మణి కుమారి, పాఠశాల హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామయ్య భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి కియాస్కీ మిషన్లు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం డిజిటల్‌సేవలను మరింత మెరుగుపరచడానికి ఫెడరల్ బ్యాంకు వారి సౌజన్యంతో భక్తులు అతి సులభంగా దర్శన, ప్రసాద టోకెన్లు స్వీకరించుటకు ఆలయ లడ్డూ కౌంటర్ల వద్ద కియాస్కి మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ మిషన్లను శుక్రవారం ఫెడరల్ బ్యాంకు రీజినల్ మేనేజర్ జయప్రకాష్ దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. త్వరలోనే భక్తులు ఈ సేవలను వినియోగించుకోవచ్చునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరల్ బ్యాంకు ఖమ్మం బ్రాంచ్ హెడ్ శ్రీనివాసరావు, దేవస్థాన ఈఈ రవీంద్రనాథ్, ప్రధాన అర్చకుడు రామం, పారాయణదారులు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::**
ఇటీవల అనారోగ్యానికి గురై పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణానికి చెందిన మధునూరి భాస్కరవర్మకు రూ.24వేలు, దొడ్డి కల్యానకు రూ.34వేల విలువ గల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి సబ్ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ వీడ్కోలు

**మామిడాల, రాఘవయ్య, బేగ్ కు అభినందనలు**

**ఖమ్మం జూన్ 20 ప్రభాతవార్త :**



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ముగ్గురు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు పదోన్నతి పొందారు, వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించిన వారందరూ ఎస్సైలుగా పదోన్నతులు లభించింది, శుక్రవారం జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వారికి స్టార్స్ బహూకరించారు, ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్తున్న, మామిడాల సూర్యనారాయణ, వెచ్చ వీరరాఘవయ్య, మహమ్మద్ కమలాస్ బేగ్ లకు వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు, వృత్తి కత్తి మీద స్వాము లాంటిదని పదోన్నతిపై వెళ్తున్న వారి భుజం తట్టి ప్రజాభిమానాన్ని చూరగొనాలని పలు సూచన చేశారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ వార్త:**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఖమ్మం నగరంలో 30, 33, 34 ,36, 35, 47 డివిజన్లలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమని నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని లబ్ధిదారుల ఇంటిటికి వెళ్లి చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రం బాలగంగాధర్ తిలక్. అధ్యక్షులు ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం కోఆర్డినేటర్,3టౌన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.